జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967



రంగారెడ్డి | ఆదివారం 6 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 60 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com





- సర్కార్‌ను నిగ్గదీసిన నిరుద్యోగులు
- జాబ్ క్యాలెండర్ ఏదీ? భృతి ఏమైంది?
- కాంగ్రెస్ నయవంచనపై జంగ్ సైరన్
- మాట తప్పిన.. మడిమ తిప్పిన ప్రభుత్వంపై పోరుగర్జన
- హామీల అమలు ఎప్పుడంటూ.. నిలదీత
- యువ పోరాటానికి అండగా బీఆర్ఎస్ జెండా
- నిరసనలతో హోరెత్తించిన గులాబీ శ్రేణులు



# గర్జించిన యువత

మాట తప్పిన.. మడిమ తిప్పిన సర్కార్‌పై యువత గర్జించింది.. విఫల కాంగ్రెస్ సర్కార్‌పై కన్నెర్ర చేసింది. నిరసనలతో హోరెత్తించింది. యూత్ డిక్లరేషన్.. ఉద్యోగాల భర్తీ.. నిరుద్యోగ భృతి.. యువతులకు స్కూటీలు ఇలా.. అనేక రకాల హామీలు ఇచ్చి.. మోసం చేసిన కాంగ్రెస్‌ను నిలదీసింది. యువత పోరాటానికి బీఆర్ఎస్ జెండా అండగా నిలిచింది. విద్యార్థులు, నిరుద్యోగులు, యువతీయువకులను ఏకం చేసి..వెయ్యి రోజుల విఫల పాలనను నిరసిస్తూ.. శనివారం బీఆర్ఎస్ యువతతో కలిసి కాంగ్రెస్ సర్కార్‌ను హామీల అమలు ఎన్నడని ప్రశ్నించింది. ఈ పోరుగర్జనలో ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి , మాధవరం కృష్ణారావు, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, వివేకానంద్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, పద్మారావుగౌడ్ భాగస్వాములయ్యారు.

# చేవెళ్లకు అభివృద్ధి 'భరోసా'!



- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో ఎమ్మెల్యే కాలే యాదయ్య భేటీ
- రోడ్లు.. అండర్‌పాస్‌లు.. డ్రైనేజీకి నిధులపై హామీ
- చేవెళ్ల--మన్నెగూడ రహదారి పనులు స్పీడప్ చేయాలని ఆదేశం
- జూనియర్ కాలేజీకి కంప్యూటర్లు, ఫర్నిచర్ ఇచ్చేందుకు గ్రీన్‌సిగ్నల్



# పత్రికా సమాచార కార్యాలయం భారత ప్రభుత్వం




- ఆరోగ్యవంతమైన ప్రజలతోనే వికసిత్ భారత్ నిర్మాణం సాధ్యం: కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి
- ఆరోగ్యం, పోషకాహారం, ఫిట్‌నెస్‌పై ప్రజల్లో అవగాహన ఒక మహా ఉద్యమంగా మారాలి

# ప్రైవేట్ కు దీటుగా సర్కార్ దవాఖాన.!



- ఇబ్రహీంపట్నంలో నూతన 100 పడకల దవాఖాన.. నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రంగారెడ్డి
- సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఆగమ్యగోచరంగా మారిన రోగుల పరిస్థితి...
- డిప్యూటేషన్ పై వెళ్లిన వైద్యులను రప్పించిన ఎమ్మెల్యే..ప్రస్తుతం ప్రతిరోజు 500 వరకు రోగులతో ఓపి.!
- వెల్లడించిన సర్కార్ దవఖాన వైద్యులు

# సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం

- వెయ్యి రోజుల పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు
- బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు
- టీపీసీసీ--ఐఎన్‌టీయూసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్

# సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం

**వెయ్యి రోజుల పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు**
**బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు**
**టీపీసీసీ--ఐఎన్టీయూసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్**

**చేవెళ్ల, సెప్టెంబరు 5(ప్రజా జ్యోతి):** ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని చేవెళ్ల నియోజకవర్గం టీపీసీసీ--ఐఎన్టీయూసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో పేదలు, రైతులు, మహిళలు, వృద్ధుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ వారికి అండగా నిలిచిందన్నారు. సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, సీఎం రిలీఫ్ ఫండ్, షాదీముబారక్, కల్యాణలక్ష్మి, వృద్ధులకు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు ఉచిత వ్యవసాయ విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, అర్హులైన పేదలకు రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలతో ప్రభుత్వం ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందని తెలిపారు.

**గత పాలనలో అప్పుల ఊబిలోకి..**

గత పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని శివశంకర్‌గౌడ్ విమర్శించారు. పేదలకు రేషన్ కార్డులు అందించడంలో, గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమాంతరంగా కొనసాగిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తోందని చెప్పారు.

**ప్రజలు వాస్తవాలు గమనించాలి**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలకు తెరతీస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ చేస్తున్న



తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మకుండా వాస్తవాలను గమనించాలని సూచించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని శివ శంకర్ గౌడ్ స్పష్టం చేశారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించిన

**సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్**
**గచ్చిబౌలిలో జెడ్ పీ హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం,విద్యార్థులతో ముఖాముఖి**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం. రమేష్, ఐపీఎస్, గచ్చిబౌలిలోని జెడ్ పీ హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించి, వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భం గా సీపీ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరి జీవితంలో తన తల్లే తొలి గురువు అని అన్నారు.తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నతమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడమే ఉపాధ్యాయులకు మనం అందించే గొప్ప బహుమతి అని అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ,సామాజిక బాధ్యత,రోడ్డు భద్రత, ట్రాఫిక్,మహిళల భద్రత, డ్రగ్స్ నివారణ,సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడంలో ఉపాధ్యాయులు, పోలీసులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.
ఈ సందర్భంగా సీపీ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకోవడంతో పాటు సమాజంలో ఎదురవుతున్న వివిధ సమస్యలపై అవగాహన కల్పించారు.

**ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థి జూడ్ ప్రశ్న...**

విద్యార్థి జూడ్ ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించాలని కోరాడు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగించేలా అవగాహన కల్పించాలని సీపీని కోరాడు.విద్యార్థి ప్రశ్నకు స్పందించిన సీపీ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు.



**మహిళల భద్రతపై విద్యార్థిని ప్రశ్న...**

విద్యార్థిని స్నేహిత,మహిళలు, బాలికల భద్రత కోసం పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని సీపీని ప్రశ్నించగా,సీపీ బదులిస్తూ మహిళలు,బాలికల రక్షణ కోసం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో షి టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు.మహిళలు లేదా బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే డయల్ 100 లేదా 112 కి ఫోన్ చేసి పోలీసులను సంప్రదించాలని సూచించారు.
డ్రగ్స్ పై విద్యార్థులు ప్రశ్న...
కొంతమంది విద్యార్థులు తమ పాఠశాలకు వచ్చే మార్గంలో కొందరు వ్యక్తులు డ్రగ్స్ సేవిస్తున్నట్లు కనిపిస్తున్నారని సీపీ దృష్టికి తీసుకువచ్చారు.
సీపీ స్పందిస్తూ డ్రగ్స్ వినియోగం,విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.విద్యార్థులు ఇలాంటి కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.తాము డ్రగ్స్ కు దూరంగా ఉండటంతో పాటు తమ స్నేహితులను కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా ప్రోత్సహించాలని తెలిపారు. అదేవిధంగా, రోడ్డు దాటే సమయంలో ఏదైనా ఇబ్బంది ఎదురైతే సమీపంలో ఉన్న ట్రాఫిక్ పోలీసులను సంప్రదించి వారి సహాయం తీసుకోవాలని విద్యార్థులకు సీపీ సూచించారు.

**సైబర్ మోసాలపై విద్యార్థి నిఖిల్ ప్రశ్న...**

విద్యార్థి నిఖిల్ మాట్లాడుతూ... ఒక రోజు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి ఓటీపీ చెప్పాలని కోరగా,ఓటీపీ చెప్పిన వెంటనే తన ఖాతా నుంచి రూ.4,000 డెబిట్ అయ్యాయని సీపీ దృష్టికి తీసుకువచ్చాడు.ఇలాంటి మోసాల నుంచి ఎలా జాగ్రత్త పడాలని ప్రశ్నించాడు.స్పందించిన సీపీ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని



సూచించారు. ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ, బ్యాంక్ వివరాలు,పిన్ లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించకూడదని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీసులను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు.
ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం...
ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను సీపీ డా. ఎం. రమేష్ ఘనంగా సత్కరించారు. హెచ్ ఎమ్ రెహానా బేగం,ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మునీర్ అహ్మద్ ను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ రాయదుర్గం ఎస్ హెచ్ ఓ భూపతి,పోలీసు అధికారులు,సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరుబాట: బొబ్బ నవత రెడ్డి

**చందనగర్ లో భారీ నిరసన!**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 420 హామీలను అమలు చేస్తామని గొప్పలు చెప్పి, వెయ్యి రోజులు గడిచినా ప్రజలను నిలువునా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ పోరుబాట పట్టింది.కే. టీ.ఆర్ ఆదేశాల మేరకు,కృష్ణారావు శంబీపూర్ రాజు సూచన మేరకు,బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు సాయి బాబా,రంగా రావు,కొమండ్ల శ్రీనివాస్ రెడ్డి,మల్లికార్జున్ శర్మ,శ్రీకాంత్ తో కలిసి భారీ నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ దళితులకు రూ.10 లక్షల దళితబంధు పథకాన్ని అందిస్తే.. తాము అధికారంలోకి వస్తే ఏకంగా రూ.12 లక్షలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పింది. కానీ నేటికీ ఆ హామీని అమలు చేయకుండా దళితుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ మోసానికి గురిచేసింది. కేవలం దళితబంధు మాత్రమే కాకుండా, ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.అమలుకు నోచుకోని కాంగ్రెస్ ప్రధాన హామీలు... వృద్ధులకు 4000 పెన్షన్,వికలాంగులకు 6000 పెన్షన్,మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామన్న హామీ నేటికీ అమలు కాలేదు.రైతు రుణమాఫీ...రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక అనేక ఆంక్షలు విధించి లక్షలాది మంది రైతులను మోసం చేశారు.రైతు భరోసా...రైతులకు ఎకరాకు ఏటా రూ.15,000 చొప్పున పెట్టుబడి సాయం ఇస్తామన్న మాట అటకెక్కింది.
నిరుద్యోగ భృతి & స్కూటీలు...
నిరుద్యోగ యువతకు నెలవారీ భృతి చెల్లిస్తామని, అలాగే చదువుకునే యువతులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామన్న హామీలు బుట్టదాఖలయ్యాయి.తులం బంగారం...
ఆడబిడ్డల వివాహాలకు లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీని ప్రభుత్వం పూర్తిగా విస్మరించి ఇప్పుడు కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ ని కూడా ఎత్తి వేసింది. ప్రజల హక్కుల కోసం, ఇచ్చిన హామీల సాధన కోసం శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం సాగిస్తూనే ఉంటుందని బొబ్బ నవతా రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు,ఉద్యమకారులు,మహిళలు,పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## దివ్యాంగులకు బియ్యం బస్తాలు పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వరావు





**ఉప్పల్,సెప్టెంబర్5,ప్రజాజ్యోతి:** రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన, శారీరక వైకల్యం తో ఇబ్బంది పడుతున్న దివ్యాంగులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.వికలాంగులకు తన సొంత ఖర్చులతో ఉచితంగా బియ్యం బస్తాలు పంపిణీ చేశారు.దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సురం శంకర్,నందు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి చేస్తాం

**కొత్తూరు మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి**
**కాంగ్రెస్ పార్టీ మండల నూతన కార్యదర్శిగా మామిడి నవీన్ రెడ్డి**



**కొత్తూర్ సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీని మండలంలో మరింత అభివృద్ధి చేస్తామని మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు.శనివారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామానికి చెందిన మామిడి నవీన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన మండల కార్యదర్శి నవీన్ రెడ్డి మాట్లాడుతూ..తనకు మండల కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి,మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్,స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వయాదవ సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశాల రమేష్,గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మామిడి శ్రీకాంత్ రెడ్డి,గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ షేక్ నిజాముద్దీన్ రాజేందర్ రెడ్డి,పుల్ల రెడ్డి,నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హోప్ ఫౌండేషన్ 200 వారాల మహా అన్నదానం:

**హోప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):**మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో సాగుతున్న హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 200 వారాల మహా అన్నదాన కార్యక్రమం గంగారంలో ని హోప్ ఫౌండేషన్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు.గత 200 వారాలుగా ఆగకుండా ప్రతి వారం నిరుపేదలకు అన్నదానం చేస్తూ రికార్డు సృష్టించిన హోప్ ఫౌండేషన్,ఈ 200వ వారం సందర్భంగా ప్రత్యేక మహా అన్నదానం చేపట్టింది. ప్రసాదం, లడ్డు,అరటిపండు, చేటీని, అన్నం, పప్పు, కూర,పులిహోర, పెరుగు, మంచినీటితో కడుపునిండా భోజనం వడ్డించారు. చందానగర్,గంగారం ప్రధాన రోడ్డులోని హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో 4000 మందికి పైగా నిరుపేదలు,వృద్ధులు, వితంతువులు,భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లకు కడుపునిండా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. "ఆకలితో ఎవరూ ఉండకూడదనే సంకల్పంతో 200 వారాల క్రితం మొదలుపెట్టిన ఈ అన్నదాన యాత్ర నేడు 200 వారాలకు చేరడం చాలా సంతోషంగా ఉంది. ఇది మా ఒక్కరి విజయం కాదు,ప్రజలందరి సహకారంతో సాధ్యమైంది. ఇదే స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని అని అన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు,యువజన సంఘం,మహిళా సంఘాల సభ్యులు హాజరై ఫౌండేషన్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలి

**జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో**



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో సూచించారు. ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని హస్తినాపురం సౌత్‌లో నిర్వహిస్తున్న వనమహోత్సవం మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమ పురోగతిని పరిశీలించి, మొక్కల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలకు ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీ వికాస్ మహతో మాట్లాడుతూ.. నగరాల్లో పచ్చదనం పెంచేందుకు వనమహోత్సవ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, వాటిని నిరంతరం సంరక్షించి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఔషధ మొక్కల వల్ల పర్యావరణానికి మేలు జరగడంతో పాటు ప్రజలకు ఆరోగ్యపరంగా కూడా ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.ప్రజలు, స్థానిక సంస్థలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే హస్తినాపురం సౌత్‌తో పాటు ఎల్బీనగర్ జోన్‌ను మరింత పచ్చదనంతో తీర్చిదిద్దవచ్చన్నారు. వనమహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.పచ్చదనం పెంపుదలతో పాటు ప్రజల్లో మొక్కల సంరక్షణపై అవగాహన కల్పించడమే వనమహోత్సవం ప్రధాన ఉద్దేశమని జోనల్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అండాశయ క్యాన్సర్.. చిన్న సంకేతాలను నిర్లక్ష్యం చేయొద్దు!

**“నిరంతర కడుపు ఉబ్బరాన్ని సాధారణ గ్యాస్‌గా భావించకండి.. అవసరమైనప్పుడు వైద్య సలహా తీసుకోండి”**

**మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది: డా. దీప్తి దండమూడి**

**నాగారం, సెప్టెంబర్ 5:** మహిళల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యల్లో అండాశయ క్యాన్సర్ ఒక ముఖ్యమైన సవాలుగా నిలుస్తోందని, ప్రారంభ దశలో దీని లక్షణాలు సాధారణ ఆరోగ్య సమస్యలను పోలి ఉండటంతో చాలాసార్లు ఆలస్యంగా గుర్తించే పరిస్థితి ఏర్పడుతోందని సీనియర్ ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణురాలు, లాపరోస్కోపిక్ సర్జన్, కాస్మెటిక్ గైనకాలజీ నిపుణురాలు డా. దీప్తి దండమూడి తెలిపారు. మహిళలు తమ శరీరంలో చోటుచేసుకునే అసాధారణ మార్పులను గమనిస్తూ, అవి నిరంతరంగా కొనసాగుతున్నప్పుడు వైద్యులను సంప్రదించాలని ఆమె సూచించారు.

**ప్రశ్న: అండాశయ క్యాన్సర్ అంటే ఏమిటి?**

డా. దీప్తి దండమూడి:
అండాశయాల్లోని కణాలు అసాధారణంగా పెరగడం వల్ల ఏర్పడే క్యాన్సర్‌ను అండాశయ క్యాన్సర్ అంటారు. ప్రారంభ దశలో దీనికి ప్రత్యేకంగా కనిపించే లక్షణాలు లేకపోవచ్చు. కనిపించే లక్షణాలు కూడా అజీర్తి, గ్యాస్, సాధారణ పొత్తికడుపు సమస్యలను పోలి ఉండటంతో మహిళలు వాటిని పెద్దగా పట్టించుకోకపోవచ్చు. అందువల్ల శరీరంలో కొత్తగా ఏర్పడిన, తరచుగా పునరావృతమయ్యే లేదా నిరంతరంగా కొనసాగే మార్పులను నిర్లక్ష్యం చేయకపోవడం ముఖ్యం.

ప్రశ్న: అండాశయ క్యాన్సర్‌లో ముఖ్యమైన హెచ్చరిక సంకేతాలు ఏమిటి?

**డా. దీప్తి దండమూడి:**
మహిళలు ప్రధానంగా ఐదు రకాల లక్షణాలపై దృష్టి పెట్టాలి.
మొదటిది -- నిరంతర కడుపు ఉబ్బరం: తరచుగా కడుపు ఉబ్బినట్లు అనిపించడం లేదా పొట్ట పరిమాణం పెరిగినట్లు కనిపించడం.
రెండోది -- పొత్తికడుపు లేదా కటిభాగంలో నొప్పి: తరచుగా నొప్పి, ఒత్తిడి లేదా అసౌకర్యం కలగడం.
మూడోది -- తక్కువ ఆహారంతోనే కడుపు నిండిపోవడం: సాధారణం కంటే తక్కువ ఆహారం తీసుకున్నప్పటికీ త్వరగా కడుపు నిండిన భావన కలగడం.
నాలుగోది -- జీర్ణవ్యవస్థ లేదా మూత్ర విసర్జనలో మార్పులు: మలబద్ధకం, ప్రేగుల అలవాట్లలో మార్పులు లేదా తరచుగా మూత్రం రావడం వంటి సమస్యలు.
ఐదోది -- అసాధారణ రక్తస్రావం: ముఖ్యంగా రుతుక్రమం ఆగిపోయిన తర్వాత కనిపించే అసాధారణ యోని రక్తస్రావాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదు.

**ప్రశ్న: ఈ లక్షణాలు కనిపిస్తే క్యాన్సర్ ఉన్నట్లేనా?**

డా. దీప్తి దండమూడి:
అలా అనుకోవాల్సిన అవసరం లేదు. ఈ లక్షణాలు ఉన్న ప్రతి మహిళకు అండాశయ క్యాన్సర్ ఉందని అర్థం కాదు. అనేక సాధారణ ఆరోగ్య సమస్యల వల్ల కూడా ఇలాంటి లక్షణాలు కనిపించవచ్చు. అయితే కొత్తగా ప్రారంభమైన లక్షణాలు, తరచుగా వచ్చే లక్షణాలు లేదా నిరంతరంగా కొనసాగుతున్న లక్షణాలను మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. అవసరమైనప్పుడు గైనకాలజిస్ట్‌ను సంప్రదించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

**ప్రశ్న: ఎవరికి అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది?**

డా. దీప్తి దండమూడి:
వయస్సు పెరగడం, కుటుంబంలో అండాశయ క్యాన్సర్ లేదా కొన్ని ఇతర క్యాన్సర్ల చరిత్ర ఉండటం, బీఆర్‌సీఏ-1, బీఆర్‌సీఏ-2 వంటి కొన్ని జన్యు మార్పులు, అలాగే లించ్ సిండ్రోమ్ వంటి వారసత్వ పరిస్థితులు అండాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచవచ్చు.
కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉన్న మహిళలు తమ కుటుంబ వైద్య చరిత్రను గైనకాలజిస్ట్‌కు స్పష్టంగా తెలియజేయడం ఎంతో ముఖ్యం. అవసరాన్ని బట్టి వైద్యులు తదుపరి పరీక్షలు లేదా జన్యు సలహాను సూచించవచ్చు.

**ప్రశ్న: ప్రతి మహిళా అండాశయ క్యాన్సర్ కోసం క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలా?**

డా. దీప్తి దండమూడి:
లక్షణాలు లేని, సాధారణ ప్రమాద స్థాయిలో ఉన్న ప్రతి మహిళకు అండాశయ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించేందుకు నిర్ధారిత సాధారణ స్క్రీనింగ్ పరీక్ష ప్రస్తుతం అందుబాటులో లేదు. అయితే ఒక మహిళకు లక్షణాలు ఉన్నప్పుడు లేదా ప్రత్యేకమైన ప్రమాద కారకాలు ఉన్నప్పుడు వైద్యుడు పరిస్థితిని బట్టి అల్ట్రాసౌండ్, రక్తపరీక్షలు లేదా ఇతర అవసరమైన పరీక్షలను సూచించవచ్చు.
అందువల్ల స్వయంగా పరీక్షలు చేయించుకోవడం లేదా స్వయంగా వ్యాధిని నిర్ధారించుకోవడం కంటే, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.

**ప్రశ్న: మహిళలు తమ ఆరోగ్యం విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

డా. దీప్తి దండమూడి:
కుటుంబం, పిల్లలు, ఉద్యోగం, సామాజిక బాధ్యతలు వంటి అనేక అంశాల్లో మహిళలు నిమగ్నమై ఉంటారు. ఈ క్రమంలో చాలామంది తమ ఆరోగ్యాన్ని చివర్లో పెట్టడం జరుగుతుంది. కానీ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం సరైన పద్ధతి కాదు.



శరీరంలో సాధారణానికి భిన్నంగా కనిపించే మార్పులను గమనించాలి. ముఖ్యంగా కడుపు ఉబ్బరం, పొత్తికడుపు అసౌకర్యం, త్వరగా కడుపు నిండిపోవడం, మూత్రం లేదా మల విసర్జనలో మార్పులు, అసాధారణ రక్తస్రావం వంటి లక్షణాలు నిరంతరంగా కొనసాగితే వైద్యులను సంప్రదించాలి.

**“ప్రతి కడుపు ఉబ్బరం క్యాన్సర్ కాదు.. కానీ నిరంతరంగా ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు”**

అవగాహన భయాన్ని పెంచడానికి కాదు.. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకునే ధైర్యాన్ని కల్పించడానికి అని డా. దీప్తి దండమూడి పేర్కొన్నారు. మహిళలు తమ శరీరాన్ని తాము అర్థం చేసుకోవడంతో పాటు, కుటుంబ వైద్య చరిత్రను తెలుసుకోవాలని, అనుమానాస్పద లేదా నిరంతర లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైనప్పుడు వైద్య సలహా తీసుకోవాలని సూచించారు.

**మహిళలారా.. మీ ఆరోగ్యానికి సమయం కేటాయించండి**

మహిళ ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యానికి పునాది. అండాశయ క్యాన్సర్‌పై సరైన అవగాహన పెంపొందించుకోవడం, శరీరంలో వచ్చే మార్పులను గమనించడం, నిరంతర లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం ద్వారా ఆరోగ్యంపై మరింత జాగ్రత్త వహించవచ్చు.
“మీ శరీరాన్ని తెలుసుకోండి.. మీ కుటుంబ వైద్య చరిత్రను తెలుసుకోండి.. చిన్న సంకేతాలను నిర్లక్ష్యం చేయకండి.. అవసరమైనప్పుడు వైద్య సలహా తీసుకోండి. ఆరోగ్యంపై అవగాహనే మహిళకు నిజమైన శక్తి.”
--- డా. దీప్తి దండమూడి
సీనియర్ ప్రసూతి ఒ స్త్రీ వైద్య నిపుణురాలు । లాపరోస్కోపిక్ సర్జన్ । కాస్మెటిక్ గైనకాలజీ నిపుణురాలు

# అసెంబ్లీకి రాని కేసీఆర్ రాజీనామా చేయాలి

**వజ్రేష్‌యాదవ్,పరమేశ్వర్‌రెడ్డి డిమాండ్**

**ఈసీఐఎల్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన ధర్నా**

**ఉప్పల్,సెప్టెంబర్5,ప్రజాజ్యోతి:** అసెంబ్లీకి రాని కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని వారు ఆరోపించారు. శాసనసభకు రాకుండా, ప్రజల సమస్యలపై మాట్లాడకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌తో ఎవరికీ కూడా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తం గా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఈసీఐఎల్ చౌరస్తాలో భారీ నిరసన ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తోటకూర వజ్రేష్‌యాదవ్, మందుముల పరమేశ్వర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు.కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదాలో జీతభత్యాల కోసం రూ.1.24 కోట్లు, భద్రత, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, ఇతర వసతుల కోసం మరో రూ. 21 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చు అవుతుందని ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్‌యాదవ్, మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రజాధనంతో ఫామ్ హౌస్‌కు పరిమితమైన కేసీఆర్‌కు ప్రధాన ప్రతిపక్ష నేతగా కొనసాగే అర్హత లేదన్నారు. రేపటి నిరసన సభకు భారీగా తరలి రండి. ఇదే డిమాండ్ తో ఈనెల 6న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరసన సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్‌యాదవ్, మందుముల పరమేశ్వర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం ఇందిరా పార్కు వద్ద జరిగే నిరసన సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి రావాలన్నారు కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఎస్ సి సెల్,బీసీ సెల్,మైనారిటీగా,మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్, యన్ ఎస్ యు నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



# లక్ష్యమే.. గెలుపు బాట!

**క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు**

**ఎంఈఓ పురం దాస్**

**ఘనంగా శ్రీ చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ**

**చేవెళ్ల, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించే దిశగా క్రమశిక్షణతో ముందుకు సాగాలని చేవెళ్ల మండల విద్యాధికారి పురం దాస్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కేజీఆర్ గార్డెన్‌లో శ్రీ చైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ పార్టీని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎంఈఓ పురం దాస్ హాజరై మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం విద్యార్థులకు ఆదర్శమన్నారు. ఆర్యభట్ట కాలంలోనే భారతదేశం ‘సున్నా’ను కనిపెట్టి ప్రపంచానికి దిశానిర్దేశం చేసిందని గుర్తుచేశారు. నేటి యువత సైన్స్, టెక్నాలజీ, విద్య, ఆర్థిక, రక్షణ రంగాల్లో ప్రపంచానికి పోటీగా నిలవాలని సూచించారు. మహాభారతంలో అర్జునుడికి పక్షి కన్ను మాత్రమే కనిపించినట్లుగా.. విద్యార్థులు తమ లక్ష్యంపైనే దృష్టి పెట్టాలని అన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ముందుకు సాగి భవిష్యత్తులో వినూత్న ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు. చిన్న చిన్న విషయాలకే ఆవేశపడకుండా మనోధైర్యంతో సమస్యలను ఎదుర్కోవాలని సూచించారు. ఫోన్లు, సోషల్ మీడియాను మంచి విషయాల కోసం మాత్రమే ఉపయోగించుకోవాలని తెలిపారు. బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జగన్, కళాశాల ప్రిన్సిపల్ శేఖర్, కరస్పాండెంట్ శ్రీకాంత్ ముదిరాజ్, డైరెక్టర్లు మనోహర్ రెడ్డి, శ్రీరామ రఘుపతి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.








# హోప్ ఫౌండేషన్ 200 వారాల మహా అన్నదానం:

**హోప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార**





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో సాగుతున్న హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 200 వారాల మహా అన్నదాన కార్యక్రమం గంగారంలో ని హోప్ ఫౌండేషన్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు.గత 200 వారాలుగా ఆగకుండా ప్రతి వారం నిరుపేదలకు అన్నదానం చేస్తూ రికార్డు సృష్టించిన హోప్ ఫౌండేషన్,ఈ 200వ వారం సందర్భంగా ప్రత్యేక మహా అన్నదానం చేపట్టింది. ప్రసాదం, లడ్డూ,అరటిపండు, చేటీని, అన్నం, పప్పు, కూర,పులిహోర, పెరుగు, మంచినీటితో కడుపునిండా భోజనం వడ్డించారు. చందానగర్,గంగారం ప్రధాన రోడ్డులోని ఫౌండేషన్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో 4000 మందికి పైగా నిరుపేదలు,వృద్ధులు, వితంతువులు,భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లకు కడుపునిండా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. “ఆకలితో ఎవరూ ఉండకూడదనే సంకల్పంతో 200 వారాల క్రితం మొదలుపెట్టిన ఈ అన్నదాన యాత్ర నేడు 200 వారాలకు చేరడం చాలా సంతోషంగా ఉంది. ఇది మా ఒక్కరి విజయం కాదు,ప్రజలందరి సహకారంతో సాధ్యమైంది. ఇదే స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని అని అన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు,యువజన సంఘం,మహిళా సంఘాల సభ్యులు హాజరై ఫౌండేషన్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవర సభరితంగా మంజీరనాదం కళా ప్రదర్శనలు

**హాజరైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ లయన్ కె.వి.రమణారావు**




**హైదరాబాద్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి) :** ‘మంజీర నాదం’ సాంస్కృతిక కార్యక్రమం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శివపార్వతి నాట్య అకాడమీ ఆధ్వర్యంలో నవర సభరితంగా జరిగింది. అకాడమీ వ్యవస్థాపక సంచాలకుడు చెట్టి నాగశేఖర్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్య, సంగీత కళాప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ లయన్ కె.వి.రమణారావు మాట్లాడుతూ చిన్నారులు తమ కళాప్రదర్శనలతో ముక్కోటి దేవతలను సాక్షాత్కరించిన అనుభూతిని కలిగించారని ప్రశంసించారు. భారతీయ వారసత్వ కళలను భావితరాలకు అందిస్తున్న గురువులు దైవస్వరూపులని పేర్కొన్నారు. డా.పి.ప్రసన్నరాణి మాట్లాడుతూ చిన్నారుల ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో గురువులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, కృషి, సహకారం కీలకమన్నారు. దైవజ్ఞశర్మ మాట్లాడుతూ జన్మాష్టమి రోజున శ్రీకృష్ణుడిని స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. సంగీత, నృత్యాల ద్వారా మనస్సు వికసించి ఆధ్యాత్మిక, జాతీయ భావాలు పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరినాథరెడ్డి, సత్యమాస్టర్, డా.శ్రీకాంత్ గౌడ్, శీలారమణి, పానుగంటి వెంకటేష్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంజీరనాదంలో ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులు, వారి గురువులను ఘనంగా సత్కరించారు.

# మన సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవి

**ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి**

**జంగోని గూడలో మైసమ్మ, పోచమ్మ,ఎల్లమ్మ,బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం**

**ఆలయ అభివృద్ధికి రూ. 51,000/- విరాళం అందజేత**



**కొత్తూర్ సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** మన సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవని ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నందిగామ మండలంలోని జంగోని గూడలో మైసమ్మ,పోచమ్మ,ఎల్లమ్మ, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు రూ.51 వేలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మన సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవన్నారు.మైసమ్మ, పోచమ్మ,ఎల్లమ్మ,బొడ్రాయి తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గ్రామాల్లో ఘనంగా నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారమన్నారు.అమ్మవార్ల ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంతిరెడ్డిగూడ సర్పంచ్ మంజుల యాదగిరి,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మాజీ సర్పంచులు వంకాయల రామ్ రెడ్డి,సుధాకర్ గౌడ్,జెకె నరసింహ,ఉపసర్పంచ్ మల్లేష్, నాయకులు జంగ నరసింహ,జిల్లెల జనార్దన్ రెడ్డి, జిల్లెల బాల్ రెడ్డి,జంగిలి కుమార్,శ్రీకాంత్ గౌడ్,సుదర్శన్ గౌడ్,కర్ణప్ప,తుమ్మల నర్సిమలు,శివ చారి,చందు,సంగయ్య గౌడ్,తుప్పుడు క్రిష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లకు అభివృద్ధి 'భరోసా'!

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ఎమ్మెల్యే కాలే యాదయ్య భేటీ**

**రోడ్లు.. అండర్‌పాస్‌లు.. డ్రైనేజీకి నిధులపై హామీ**

**చేవెళ్ల--మన్నెగూడ రహదారి పనులు స్పీడప్ చేయాలని ఆదేశం**

**జూనియర్ కాలేజీకి కంప్యూటర్లు, ఫర్నిచర్ ఇచ్చేందుకు గ్రీన్‌సిగ్నల్**





చేవెళ్ల సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి): చేవెళ్ల అభివృద్ధిపై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి నివాసానికి వచ్చిన మంత్రి.. ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి పట్టణం, నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, రహదారుల అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపడంపై దృష్టి సారించారు.

**కాలేజీకి కంప్యూటర్లు**

చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్లు, ఫర్నిచర్‌ను కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా అందించాలని ఎమ్మెల్యే యాదయ్య మంత్రిని కోరారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి సానుకూలంగా స్పందించారు.

**మన్నెగూడ రోడ్డుపై ఫోకస్**

చేవెళ్ల--మన్నెగూడ రహదారి పనుల పురోగతిపై మంత్రి అధికారులను ఆరా తీశారు. పనుల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేలా చర్యలు చేపట్టాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. చేవెళ్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు అండర్‌పాస్‌ల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**నిధులు తెచ్చేందుకు హామీ**

చేవెళ్ల మున్సిపల్ పరిధిలో రోడ్లు, అండర్‌డ్రైనేజీ, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన నిధులపై చర్చ జరిగింది. పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులను సంబంధిత అధికారులతో మాట్లాడి మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డికి మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న, చేపట్టాల్సిన పనులపై చైర్‌పర్సన్, మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్‌తో మంత్రి సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పిసిసి క్యాంపెయిన్ కమిటీ జాయింట్ సెక్రెటరీ సున్నపు వసంతం, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, వైస్ చైర్మన్ రాము గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, ధవల్గారి గోపాల్ రెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, కృష్ణా నాయక్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు ఫరిన్ ఖదీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 36 మంది విశ్రాంత ఉపాధ్యాయులను సత్కరించిన

**సి ఆర్ ఫౌండేషన్ సభ్యులు డైరెక్టర్ వి చెన్నకేశవరావు**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** హైదరాబాదు కొండాపూర్ లోని సి ఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో 36 మంది ఆశ్రమ వాసులైన విశ్రాంత ఆచార్యులు,ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు, మహిళా సంక్షేమకేంద్రం వృత్తి విద్య కోర్సుల ఉపాధ్యాయునులను సత్కరించారు.ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్, చంద్ర రాజేశ్వరరావు గార్ల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు సి ఆర్ ఫౌండేషన్ కోశాధికారి, వృద్ధాశ్రమం డైరెక్టర్ వి.చెన్నకేశవరావు అధ్యక్షత వహించారు.వివిధ స్థాయిలలో పాఠశాలల్లో టీచర్లుగా,ప్రిన్సిపాల్స్ గా యూనివర్సిటీ ప్రొఫెసర్లుగా పనిచేసిన ఆశ్రమ వాసులు:
బి వేణుగోపాల్ ,బి రంగనాయకమ్మ, సిహెచ్ వెంకటేశ్వరరావు,ఐ ఎస్ రాజు,యేలినేని సత్యనారాయణ, జామి వెంకట రత్నాజీ, ఎస్ స్వరాజ లక్ష్మి,కొల్లిపార సత్యవతి ,కడియాల అనసూయ,డాక్టర్ ఏ వెంకటేశ్వరరావు, తమ్మారెడ్డి తాన్య,మాదాల జయశ్రీ, వైకస్తూరి, ఎన్ రాజేంద్ర రావు ,ఐదుకల్లు అరుణకుమారి ,మోర రామకృష్ణారెడ్డి,వై గంగాధర్ రావు,ఐ వెంకటనారాయణ,ఐ ధనలక్ష్మి,అల్లే సరోజమ్మ, తమ్మా జనార్దన్ రెడ్డి,సుబ్బారెడ్డి,ఈదర రమాదేవి,కనపర్తి జ్యోత్స్న,చెరుకూరి వెంకటరత్నం,కిలారు పూర్ణ చంద్ర రావు, డాక్టర్ గురజాల హరీష్ కుమార్,డాక్టర్ అడప రామారావు,అడప నలిని కుమారి,ఏటుకూరి నలిని,బివి సత్యవతి,మహిళా శిక్షణ కేంద్రంలో పనిచేస్తున్న జె కల్పన,తస్వీర్ ,కృష్ణప్రియ,నజీర , స్రవంతి టీచర్లను సత్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సి ఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కె. అజయ్ కుమార్,కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు, ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె రజిని, మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోస్యభట్ల కల్పన ప్రసంగించారు.మనదేశ మాజీ రాష్ట్రపతి గొప్ప విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారు ఆయన పుట్టినరోజున ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం ఎంతో అర్థవంతమైనది. సమాజ నిర్మాణం లో క్రమశిక్షణ గల పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది. జ్ఞానాన్ని పంచడమే కాకుండా జీవితంలోను మార్గాన్ని చూపించే గురువులు పూజనీయులు. ఉపాధ్యాయులు సమాజానికి చేసిన సేవలు ఎంతో విలువైనవని సన్మానితులు తమ అనుభవాలను నెమరు వేసుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్,జ్యోతిరావు పూలే దంపతులు తమకందరికీ గౌరవ ప్రతిష్టలు దక్కేలా చేశారని కొనియాడారు.సీ ఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమం లో నివసిస్తున్న తమను సన్మానించడం మరింత గౌరవప్రదంగా ఉన్నదని సి ఆర్ ఫౌండేషన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ సలహా కమిటీ సభ్యులు యన్.రాజేంద్ర రావు, మల్లంపాటి వెంకటేశ్వర రావు, తమ్మారెడ్డి తన్యాకుమారి, సాంబశివ రావు, అరుణకుమారి, మహిళాసంక్షేమ కేంద్రం కమిటీ సభ్యులు శ్రీమతి వి. లలిత, హోమ్ ఫర్ ది ఏజ్డ్ మేనేజర్ శ్రీనివాస్ విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం...బి. ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి....

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి..**

**విద్యార్థినులకు స్కూటీల హామీ ఏమైంది?... సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి..**

**1000 రోజుల కాంగ్రెస్ మోసపూరిత పాలన - విద్యార్థి, నిరుద్యోగ గర్జన..**

**శంకర్ పల్లి: సెప్టెంబర్ 05( ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందంటూ శంకర్ పల్లి మండల భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) పార్టీ శ్రేణులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు మరియు నిరుద్యోగులతో పాటు కలిసి సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు భారీ ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. శంకర్ పల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో సుమారు ?12,000 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడం వల్ల విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షుడు బద్దం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ జీవో నంబర్ 97 (జీవో 97) రద్దు: పాలిటెక్నిక్ కళాశాలలను విలీనం చేస్తూ ప్రభుత్వం తెచ్చిన జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని శంకర్ పల్లి మండల ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాల,మరియు కళాశాల విద్యార్థులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేపట్టారు.నిరుద్యోగ సమస్యలు ఉ జాబ్ క్యాలెండర్: కాంగ్రెస్ తన 'యువ డిక్లరేషన్'లో ప్రకటించిన విధంగా 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి మరియు ఒక స్పష్టమైన జాబ్ క్యాలెండర్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.
నిరుద్యోగ యువత మాట్లాడుతూ....
కొత్త నోటిఫికేషన్లు: పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న సుమారు 19,000 పోస్టులతో పాటు గ్రూప్- మరియు మెగా డీఎస్సీ నోటిఫికేషన్లను పూర్తి స్థాయిలో విడుదల చేయాలని కోరారు.
నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి. మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రేడ్డి ,మాజీ ఎంపీపీ లు గోవర్ధన్ రెడ్డి. నర్సింలు , బిఆర్ఎస్ సినియర్ నాయకులు వాసుదేవ్ కన్నా , మాజి మార్కెట్ కమిటి చైర్మన్ మాణిక్ రేడ్డి , సర్పంచ్ లు రాఘువేందర్ రేడ్డి , ఇంద్రాసేనా రేడ్డి, ఎరుకల శేకర్ , కౌన్సిలర్ లు విజయ్ కుమార్ , మహేందర్ రేడ్డి , ప్రశాంత్ , మాజి కౌన్సిలర్ లు శ్రీనాథ్ గౌడ్, మాజి సర్పంచ్ లు శ్రీధర్ , నర్సింహ రేడ్డి, శ్రీనివాస్ రేడ్డి , బద్దం సురేందర్ రేడ్డి , అద్వకేట్ ఉపేందర్ రేడ్డి, లక్ష్మీ నరసింహారెడ్డి, మన్నే లింగం ముదిరాజ్, రాజ్ కుమార్( నందు), శ్రీకాంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అజ్మత్, సలీం, సయ్యద్ ఫయుం, ధనలక్ష్మి,ఆర్ ఎస్ పార్టి సినియర్ నాయకులు, యుత్ నాయకులు , మైనారిటీ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.







# బాల్ బ్యాడ్మింటన్‌లో చేవెళ్ల విద్యార్థి సత్తా!

**జాతీయ స్థాయి పోటీలకు ఎం. సాత్విక్ ఎంపిక**

**తెలంగాణ తరఫున బరిలోకి.. క్రీడాకారుని సన్మానించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):** క్రీడల్లో చేవెళ్ల విద్యార్థి ప్రతిభ చాటాడు. చత్తీస్‌గఢ్‌లో నిర్వహించనున్న 45వ సబ్--జూనియర్ నేషనల్ లెవల్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు చేవెళ్ల పట్టణానికి చెందిన ఎం. సాత్విక్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తన క్యాంపు కార్యాలయంలో సాత్విక్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు. శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న సాత్విక్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణ రాష్ట్రంతో పాటు చేవెళ్ల నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

**అంతారంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**

**ఉపాధ్యాయులను సత్కరించిన సర్పంచ్ జుట్టు రామస్వామి**





**చేవెళ్ల సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి అన్నారు. చేవెళ్ల మండలం అంతారం గ్రామంలో శుక్రవారం సర్పంచ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆదర్శాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు తమ గురువుల పట్ల గౌరవం, అభిమానాన్ని చాటుతూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


# కొండ విజయ్ కుమార్ ను సన్మానించిన వీరశైవ లింగాయత్ సభ్యులు




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** చందానగర్ హోప్ ఫౌండేషన్ ఛైర్మెన్.కొండా విజయ్ కుమార్ నిరంతరంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ పేదల ఆకలి తీర్చడంలో ఆయన వంతు కృషి చేస్తున్నందువలన 200 ల వారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శేరిలింగంపల్లి వీరశైవ లింగాయత్ సమాజం ప్రెసిడెంట్ ఎం.మల్లికార్జున్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ... ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజలకు అన్నదానం చేయడం చాలా గొప్ప కార్యక్రమం అని ఆయన అన్నారు. నిరంతరం 200 వారాలు పేదల ఆకలి తీర్చడంలో ఆయన చేసిన కృషి చాలా గొప్పది అని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్. ఎం మల్లికార్జున్ సెక్రటరీ చండీశ్వర్ ట్రెజరర్ నాగన్న పాటిల్ , సభ్యులు. అనిల్,సంగమేశ్వర్ ,
శివకుమార్ ఉమేష్,సంతోష్ ,వీరన్న,శివ, నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్--2026 నోటీసుల పంపిణీ పరిశీలించిన జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో

**సకాలంలో ఓటర్లకు నోటీసులు అందించాలని సూచన**



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి)** ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో భాగంగా ఓటర్లకు నోటీసుల పంపిణీ కార్యక్రమాన్ని ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో పరిశీలించారు. ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని హస్తినాపురం సౌత్ ప్రాంతంలో జరుగుతున్న నోటీసుల పంపిణీ ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా నోటీసుల పంపిణీ జరుగుతున్న తీరును, సిబ్బంది చేపడుతున్న ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఓటరుకు నోటీసులు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.వికాస్ మహతో మాట్లాడుతూ ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో నోటీసుల పంపిణీ అత్యంత కీలకమని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఇంటింటికీ నోటీసుల పంపిణీ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ సహకరించాలని సూచించారు.నోటీసుల పంపిణీలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశించారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియను నిర్ణీత గడువులో పారదర్శకంగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జోనల్ కమీషనర్ శ్రీ వికాస్ మహతో సూచించారు.

# మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక ఉత్సవాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం

**హైదరాబాద్ సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి ) :** మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వినాయక మండపాల ఏర్పాటు, భద్రతా చర్యలు, విద్యుత్ ప్రమాదాల నివారణ, శబ్ద కాలుష్య నియంత్రణ, ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

**మండపాల ఏర్పాటు, భద్రత**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా వీలైనంత వరకు మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని సూచించారు. వినాయక విగ్రహాలను సరైన, సురక్షితమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలి. రహదారులు, కూడళ్లలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా మండపాలు ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ లైన్లకు తగిన దూరం పాటించాలి. ప్రమాణాలు కలిగిన విద్యుత్ వైర్లు, పరికరాలను మాత్రమే ఉపయోగించాలి. సున్నితమైన ప్రాంతాల్లో మండపాల ఏర్పాటు విషయంలో పోలీసుల సూచనలు, అనుమతులను తప్పనిసరిగా పాటించాలి. మండపం వద్ద 24 గంటలూ కనీసం ఇద్దరు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలి. లడ్డూను వీలైనంత వరకు సురక్షితమైన ప్రదేశంలో భద్రపరచాలి. చోరీలకు అవకాశం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల్లో దీపాలు, విద్యుత్ దీపాల ఏర్పాటులో ప్రత్యేక భద్రతా చర్యలు పాటించాలి. సున్నితమైన ప్రాంతాల్లో జెండాలు ఏర్పాటు చేసే సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేదా ఉద్రిక్తతలకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉండేలా చూడాలి. శాంతిభద్రతలు వాలంటీర్ల నిర్వహణ శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలి. ప్రభుత్వం/పోలీసులు నిర్దేశించిన సమయపాలనను తప్పనిసరిగా పాటించాలి. పూజా ప్రదేశాల్లో మద్యం సేవించడం పూర్తిగా నివారించాలి.

ఉత్సవాల సమయంలో తగిన సంఖ్యలో వాలంటీర్లను నియమించి, భక్తుల రద్దీ మరియు ఇతర పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించాలి.

మండపం వద్ద ఏర్పాటు చేసే వేదిక/స్టేజ్ బలంగా, సురక్షితంగా ఉండేలా ముందస్తుగా పరిశీలించాలి.

అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక పరికరాలు మరియు నీటి డ్రమ్ములను అందుబాటులో ఉంచాలి.

బాణాసంచా కాల్చడం పూర్తిగా నిషేధించాలి. పోలీసుల నిఘా, ఊరేగింపు

మండపాల వద్ద పోలీస్ పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసి, పోలీసుల ద్వారా నిరంతర నిఘా కొనసాగించబడుతుంది.

చివరి రోజు ఊరేగింపును వీలైనంత త్వరగా ప్రారంభించి, నిర్ణీత మార్గంలో క్రమశిక్షణతో నిర్వహించాలి.

చివరి రోజు కార్యక్రమానికి సంబంధించి అవసరమైన గుర్తింపు స్టిక్కర్లను వాహనాలు/సంబంధిత ఏర్పాట్లపై స్పష్టంగా ఏర్పాటు చేసుకోవాలి. వినాయక నిమజ్జన పాయింట్లను ముందుగానే నిర్ణయించి, అవసరమైన బందోబస్తు, ఇతర భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలి. ఊరేగింపు మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా



ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.

**వాహనాలు నిమజ్జన భద్రత**

ఊరేగింపులో ఉపయోగించే వాహనాల ఫిట్‌నెస్‌ను ముందుగానే పరిశీలించాలి. వాహనంలో తగినంత ఇంధనం ఉండేలా చూసుకోవాలి. వాహనంలో డ్రైవర్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి. వాహనాన్ని వదిలి వెళ్లేటప్పుడు తాళాలను వాహనంలోనే ఉంచకుండా, సురక్షితంగా భద్రపరచాలి.

నిమజ్జన ప్రదేశాల్లో కూడా భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి. నిర్వాహకులు, వాలంటీర్లు పోలీసుల సూచనలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి. వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రమాదాలకు తావులేకుండా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

# విద్యార్థుల భవిష్యత్తును మార్చేవి పాఠశాలలే

**పాఠశాల అభివృద్ధి కోసం ఐదు లక్షల విరాళం**

**డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శనీయుడు**

**ఆర్ బి ఓ ఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**



**తాండూరు సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి :-** విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసేది పాఠశాలలే అనేది ప్రతి ఒక్కరికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్బి ఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రోజు పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా రూ 5 లక్షల రూపాయల విరాళం అందజేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు 5 లక్షల చెక్కును అందజేశారు, ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ పాఠశాలలోనే ఉంటుందని గుర్తు చేశారు. నేటి విద్యార్థులే రేపటి బావి భారత నిర్మాతలన్నారు. అదేవిదంగా సరస్వతీ విద్యా పీఠం,శిశు మందిర్ విద్యాలయాలు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ, నైతిక విలువలతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయన్నారు. విద్యార్థులను ఖచ్చితంగా సామాజిక స్పృహ, దేశ భక్తి కలిగి ఉండే లాగున ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారనే నమ్మకంతో శిశు మందిర్ పాఠశాలలే వేదికలుగా కానున్నాయ్యన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా సహకరిస్తానని అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జంటుపల్లి వెంకటేష్,సరస్వతీ విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడు మల్లేశం, పాఠశాల అధ్యక్షుడు కట్కం వీరేందర్, యాజమాన్య కమిటీ సభ్యులు పెరుమాళ్లా రాం రెడ్డి, అనంత రెడ్డి, జి. నరేందర్ ,ఎం. రామకృష్ణ,ఎన్ రాజు గౌడ్, పర్యాద రామ కృష్ణ,భీంశెట్టి, మధు సూదన్,సుబ్బా రావు, ప్రభుశంకర్,మాజీ కౌన్సిలర్ జుబేర్ లాల,జోషి వికాస్, ప్రహ్లాద్,సమ్మద్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అందరి సహకారంతో అల్లాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

**అభివృద్దే లక్ష్యం.. విద్యుత్ లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం**

**సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతాం:**

**సర్పంచ్ యువ నాయకుడు జంగం వీరయ్య**





**బషీరాబాద్, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం అల్లాపూర్ గ్రామాన్ని అందరి సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని గ్రామ యువ సర్పంచ్ జంగం వీరయ్య అన్నారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అల్లాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో కొంతకాలంగా విద్యుత్ లో వోల్టేజ్ సమస్య కారణంగా టీవీలు, ఇతర విద్యుత్ పరికరాలు దెబ్బతింటున్నాయని స్థానికులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన సర్పంచ్ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. శనివారం ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకువచ్చి బిగించడంతో లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంగం వీరయ్య మాట్లాడుతూ, "గ్రామాభివృద్ధే నా ప్రధాన లక్ష్యం. గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తాను. గ్రామ అభివృద్ధికి ప్రజలు, అధికారులు సహకరించాలని కోరుతున్నాను" అని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.



# శిల్పారామములు మధ్యప్రదేశ్ కు చెందిన బారెడ్డి నృత్య ప్రదర్శన





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో కృష్ణాష్టమి ఉత్సవాల సందర్భంగా శనివారం సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారి సంయుక్త నిర్వహణలో రాజేంద్ర సింగ్ బృందం మధ్య ప్రదేశ్ కి చెందిన జానపద నృత్యం బారెడి నృత్యం ప్రదర్శించి మెప్పించారు తరువాత సుందరి రవి చంద్ర శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన లో పుష్పాంజలి,అలరిపు, జతిస్వరం, శబ్దం, తరంగం, మధురాష్టకం,వర్ణం,గంధము పూయరుగా, కళింగ తిల్లాన,అచ్యుతం కేశవం,కళింగ తిల్లాన అంశాలను శృతి,ప్రణవి,సమీక్ష, భవిష్య, మహనీయ,తనుశ్రీ, రితిక, రిషిక,సంహిత, నిమిక్ష, మితాక్షి, సహస్ర, మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

# గురువు అందించిన అక్షర జ్ఞానమే అసలైన ఆయుధం

. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్






**బోయినపల్లి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):** పాఠశాల తరగతి గదిలో గురువు అందించే అక్షర జ్ఞానమే విద్యార్థుల జీవితంలో అసలైన ఆయుధమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. సెప్టెంబర్ 5న నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం న్యూ బోయినపల్లి బాపూజీనగర్‌లోని శ్రీ సాయి గ్రామర్ స్కూల్‌లో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులకు స్వీట్ బాక్స్‌లను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... బోధన వృత్తికి, ఉపాధ్యాయ సమాజానికి గౌరవం కల్పించే ఉద్దేశంతో తన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కోరిన నేపథ్యంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగే మార్గాన్ని చూపించేది గురువులేనని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని ఆయన అన్నారు. గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాంటియా, పాఠశాల ప్రిన్సిపాల్ శారదాదేవి, ఉపాధ్యాయులు రజిత, శశిరేఖ, ఫర్జానా, విజయలక్ష్మి, రాధ, స్థానికులు దుర్గయ్య, కరణ్ సింగ్, శ్రీకాంత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా నీట్ ర్యాంక్ 3759, తెలంగాణ స్టేట్ ర్యాంక్ 117 సాధించిన మహతి

అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్5,ప్రజాజ్యోతి:** బీరప్ప గడ్డ డివిజన్ లో నీ కళ్యాణపురి కాలనీలో నివసించే మహతి షిరాల్కర్ తల్లిదండ్రులు అమిత్ లలిత ల కుమార్తె ఆల్ ఇండియా నీట్ ర్యాంక్ - 3759,స్టేట్ నీట్ ర్యాంకు 117 సాధించడం జరిగింది,వారి నీటి పర్సంటేజ్ 99.08 కావడం నిజంగా కూడా చాలా అదృష్టం అని, శనివారం మహతి ని ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి కళ్యాణపురిలో ని వారి నివాసం లో వారికి నీట్ లో అంత మంచి ర్యాంకు రావడం నిజంగా కూడా చాలా అదృష్టమని వారి చేసిన కష్టానికి ఫలితం అని వారికి అభినందిస్తూ వారికి శాలువాతో సత్కరించి వారి తల్లిదండ్రులను సూపర్ స్టార్ నీ కన్నారని వారిని అభినందించారు. అనంతరం మహతి విద్యకు సంబంధించిన ఫీజు అంతా కూడా వారు భరిస్తానని వారికి అభయమిస్తూ వారికి మరొక్కసారి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టిఆర్ వికాస్ జిఎస్ గణేష్ కుమార్, జెఎస్ ప్రదీప్, సిఎస్ మాధవి రెడ్డి, ఏ ఎస్ ఎన్ మూర్తి,శ్వేత ,స్వప్న మొదలగు వారు పాల్గొన్నారు

# శ్రీకృష్ణుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్**

**అల్కాపూర్ టౌన్షిప్ లో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** శ్రీకృష్ణుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి సర్కిల్ అల్కాపూర్ టౌన్ షిప్ లోని జయశంకర్ పార్క్ గౌరాంగ ధామ్ (ఇస్కాన్ సికింద్రాబాద్) ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు ఐక్యతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను వారు అభినందించారు. అనంతరం హరినామ సంకీర్తన, లడ్డు కృష్ణ-రాధాకృష్ణ అభిషేకం, శ్రీకృష్ణుని మహిమపై ఆధ్యాత్మిక ప్రసంగం, చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్, నృత్య ప్రదర్శనలు, హారతి, పుష్పసేవ, జూలన్ సేవ, ఉట్టి కొట్టే కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులందరికీ మహాప్రసాదం పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమానికి నేక్నాంపూర్ డివిజన్ అధ్యక్షుడు జితేందర్ మెరుగు, మాజీ కార్పొరేటర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, సీనియర్ నాయకులు కిరణ్ కుమార్, తాజ్ భాయ్ భక్తులు తదితరులు న్నారు.

# పత్రికా సమాచార కార్యాలయం భారత ప్రభుత్వం

**ఆరోగ్యవంతమైన ప్రజలతోనే వికసిత్ భారత్ నిర్మాణం సాధ్యం: కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి**

**ఆరోగ్యం, పోషకాహారం, ఫిట్‌నెస్‌పై ప్రజల్లో అవగాహన ఒక మహా ఉద్యమంగా మారాలి**




**హైదరాబాద్, సెప్టెంబర్ 5,** 2026:ఆరోగ్యవంతమైన ప్రజలు లేకుండా ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడం సాధ్యం కాదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి అన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలంటే ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత, ఫిట్‌నెస్, క్రీడలు, మహిళలు, పిల్లల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఏ.వి. కళాశాల ప్రాంగణంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (జదీజ) ఐదు రోజుల పాటు నిర్వహించిన జాతీయ పోషణ మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, పోషకాహారం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్విజ్, పోస్టర్ మేకింగ్, వీడియో మేకింగ్, పోషకాహార వంటకాల తయారీ వంటి పోటీల ద్వారా ముఖ్యంగా విద్యార్థులు, యువత, మహిళల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమం కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా పరిమితం కాకుండా ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకోవాలని శ్రీ కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై స్వయంగా బాధ్యత తీసుకోవాలని, ఆరోగ్యకరమైన ఆహారం, తగినంత నిద్ర, వ్యాయామం, నడక, యోగా, క్రీడలను రోజువారీ జీవన విధానంలో భాగం చేసుకోవాలని సూచించారు. అవసరానికి మించిన నూనె, చక్కెర వినియోగాన్ని తగ్గించుకోవాలని ఆయన సూచించారు. పిల్లలు, యువతలో అధిక బరువు, స్థూలకాయం వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు. ఇంటివద్ద తయారు చేసే తాజా, పోషక విలువలున్న ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, జంక్ ఫుడ్‌పై అధికంగా ఆధారపడే అలవాటును తగ్గించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం జీవితాన్ని సులభతరం చేసినప్పటికీ, శారీరక శ్రమను తగ్గించిందని కేంద్ర మంత్రి అన్నారు. సెల్‌ఫోన్, కంప్యూటర్, టెలివిజన్ వంటి డిజిటల్ పరికరాల వినియోగాన్ని పరిమితం చేయాలని, ముఖ్యంగా రాత్రివేళల్లో మొబైల్ వినియోగాన్ని తగ్గించి సమయానికి నిద్రపోవాలని సూచించారు. దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన యువత మాదకద్రవ్యాల బారిన పడటం ఆందోళనకరమని శ్రీ కిషన్ రెడ్డి అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు, పోలీసు శాఖ, స్వచ్ఛంద సంస్థలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. "నషా ముక్త్ భారత్", "ఫిట్ ఇండియా", "డ్రగ్ ఫ్రీ ఇండియా" వంటి కార్యక్రమాలు కేవలం నినాదాలు కాదని, దేశ భవిష్యత్తు కోసం చేపడుతున్న కార్యక్రమాలని ఆయన పేర్కొన్నారు. భారతదేశ యువశక్తిని ఆరోగ్యవంతంగా, శక్తివంతంగా తీర్చిదిద్దితేనే దేశం అభివృద్ధిలో మరింత ముందుకు సాగగలదని అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణ లక్ష్యాన్ని సాధించేందుకు ఆరోగ్యవంతమైన సమాజం కీలకమని, అందుకోసం ప్రభుత్వంతో పాటు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పీఐబీ, సీబీసీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ మాట్లాడుతూ, ఐదు రోజుల కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పోషకాహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించామని తెలిపారు. వివిధ పోటీలు, కార్యక్రమాల ద్వారా సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను తెలియజేశామని అన్నారు. అవగాహన కార్యక్రమం ముగింపు కాదు---చర్యకు నాంది అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి, ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన, బలమైన భారతదేశ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. శ్రీ సామ జగన్మోహన్ రెడ్డి, ఏ.వి. ఎడ్యుకేషన్ బోర్డు సభ్యులు శ్రీ కె. వినోద్ రెడ్డి, ఏ.వి. కాలేజ్ కరస్పాండెంట్, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారులు, సిబ్బంది, కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్‌మెట్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**అబ్దుల్లాపూర్‌మెట్ సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి)** పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని వైఎన్‌ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు అండగా నిలవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు.ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా.. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా పేద కుటుంబాలకు అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ముఖ్యమైన ఆధారంగా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హత ఉన్న ఒక్క కుటుంబం కూడా సంక్షేమ ఫలాలకు దూరం కాకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడంలో అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఎమ్మార్వో సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు, నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాలి.

**ఏఐటీయూసీ రాష్ట్ర మహా సభ వాల్ పోస్టర్ విడుదల.**

**ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్.**

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి )** ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగవ మహాసభ సంబందించిన వాల్ పోస్టర్లు నిజాంపేట్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 6,7,8 తేదీలో కరీంనగర్ లో ఏఐటీయూసీ నాలుగవ రాష్ట్ర మహా సభ నిరహిస్తున్నాము అని దానికి సంబందించిన వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. అని అన్నారు. ఈ సందర్బంగా తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికుల జీతం 26000/-రూపాయలు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర మహా సభకు కార్మికులు పెద్ద ఎత్తున్న పాల్గొవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ రంగం నిజాంపేట్ సర్కిల్ కార్యదర్శి ఆశి. యాదయ్య, ఏఐటీయూసీ నిజాంపేట్ సర్కిల్ కన్వీనర్ పొన్నకంటి దస్తగిరి, నర్సమ్మ, మల్లమ్మ, సత్తమ్మ,కవిత, మధు, కృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# మంచిగా చదువుకొని ఉన్నత శిఖరానికి ఎదగాలి

**బ్రిలియంట్ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు**

**కృష్ణుడి వేషధారణలో చిన్నారుల సందడి**

**ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్**






**బషీరాబాద్, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి:** బషీరాబాద్ మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్లో శనివారం ప్రధానోపాధ్యాయులు రాజా శేఖర్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దీంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం టీచర్స్ డే సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పండుగల ద్వారా విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందుతుందని తెలిపారు.
కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, రేఖ, సుజాత సవిత నాగమణి మౌనిక రమేష్ నందా భాయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు

**కాంగ్రెస్ పాలనలో డ్రగ్స్ గంజాయ్ ని అంతమొందించాం**

**బిఆర్ఎస్ నాయకులు చిల్లర మాటలు మానుకోవాలి**

**మున్సిపల్ కౌన్సిలర్లు , కాంగ్రెస్ నాయకులు**



**తాండూరు సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి :-** తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎల్లప్ప, వెంకటేష్, వసీం, నాయకులు నూర్ అహ్మద్ రాజు గౌడ్, హరిహర గౌడ్, అఖిల్ బాబా తదితరులు హెచ్చరించారు. శనివారం రోజు తాండూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని బి ఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు తీసుకున్న నాటినుండి తాండూరు దరిద్రపులో కూడా రానివ్వకుండా డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలను అంతమొందించిన నాయకుడు మనోహర్ రెడ్డి అన్నారు. ఏ విధమైన మచ్చలేని మా నాయకుడి పై బురద జల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బిఆర్ఎస్ సమరభేరి

**బషీరాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి ( రాజు పటేల్)**



**బషీరాబాద్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలోని శ్రీ రామ మందిరం వద్ద ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు భారీ బహిరంగ సభ కలదు ఇట్టి బహిరంగ సభకు మన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారు బషీరాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి ( రాజ పటేల్) ఒక ప్రకటనలో తెలిపారు. బషీరాబాద్ మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువకులు మహిళలు రోహితన్న అభిమానులు మండల గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొనగలరని బషీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి ( రాజు పటేల్) కోరుచున్నారు.

# అవగాహనకు విజన్ సంస్థ విస్తృత కార్యక్రమాలు

## స్వీయ ప్రమాద అంచనాతో ముందస్తు పరీక్షలు, సకాలంలో వైద్య సేవలకు అనుసంధానం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి )** హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు భయాలు, అపోహలను తొలగించేందుకు విజన్ స్వచ్ఛంద సంస్థ విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో గత ఐదేళ్లుగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణ, నివారణ కార్యక్రమాలను కొనసాగిస్తోంది. కార్యక్రమాల్లో భాగంగా ప్రజలకు హెచ్ఐవీ వ్యాప్తి, నివారణ చర్యలపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వారికి హెచ్ఐవీ పరీక్షలు చేయించుకునేలా మార్గనిర్దేశం చేస్తున్నారు. అలాగే సలహాలు, కౌన్సెలింగ్ మరియు సంబంధిత ఆరోగ్య సేవలకు అనుసంధానం చేస్తున్నారు. ఏడు ప్రశ్నలతో స్వీయ ప్రమాద అంచనా ప్రజలు తమకు హెచ్ఐవీ సోకే ప్రమాదం ఉందా లేదా అనే విషయాన్ని ప్రాథమికంగా తెలుసుకునేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన స్వీయ ప్రమాద అంచనా విధానాన్ని అవగాహన కార్యక్రమాల్లో పరిచయం చేస్తున్నారు. కేవలం ఏడు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం ద్వారా తమకు హెచ్ఐవీ పరీక్ష అవసరమా అనే విషయంపై ప్రాథమిక అవగాహన పొందవచ్చు. అవసరాన్ని బట్టి సమీపంలోని సమగ్ర సలహా, పరీక్షా కేంద్రం, వైరస్ నిరోధక చికిత్సా కేంద్రాల వివరాలను తెలుసుకుని తదుపరి పరీక్షలు, వైద్య సేవలు పొందేందుకు మార్గదర్శకత్వం అందిస్తున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా హెచ్ఐవీపై ప్రజల్లో సరైన అవగాహన పెంపొందించడం, పరీక్షల పట్ల ఉన్న భయాలు మరియు అపోహలను తొలగించడం, ప్రమాదంలో ఉన్న వ్యక్తులను త్వరగా గుర్తించి పరీక్షలకు అనుసంధానం చేయడం, అవసరమైన వారికి వైద్య సేవలను సకాలంలో అందించడం వంటి లక్ష్యాలను సాధిస్తున్నారు. "ముందస్తు అవగాహన -- ముందస్తు పరీక్ష -- సకాలంలో వైద్య సేవలకు అనుసంధానం" అనే విధానంతో హెచ్ఐవీ నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ హెచ్ఐవీ రహిత తెలంగాణ సాధనలో తమ వంతు కృషి చేస్తున్నట్లు విజన్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి. కైలాష్ తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొంటున్నారు

# హ్యాట్రిక్ ఎమ్మెల్యే వివేకానంద్ వ్యాఖ్యలను ఖండించిన బైరి శివకుమార్ గౌడ్

## కేసీఆర్‌పై నిరసన.. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత ప్రచారం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు దూలపల్లి 289 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి శివకుమార్ గౌడ్ నేతృత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వ్యతిరేకంగా భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బైరి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను చూసి ఓర్వలేకనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని తెలిపారు. అదేవిధంగా హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ చేసిన వ్యాఖ్యలను బైరి శివకుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా రాజకీయ విమర్శలు చేయడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు గత పాలనలో జరిగిన విషయాలను గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాన్ని పత్రికా విలేకరుల సమక్షంలో వివరించిన బైరి శివకుమార్ గౌడ్.. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ బ్యాంకు డైరెక్టర్ దప్పు నరేందర్, గడ్డం ప్రసన్నకుమార్, దొడ్ల శీను, నాగరాజు, సాయి, సేమియా నాయక్, రాజేష్, అరిఫ్, శివాజీ తదితరులతో పాటు 289 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురువులకు గౌరవం.. విద్యార్థులకు చేయూత!

## దూలపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్లేట్ల పంపిణీ.

## తాతయ్య మంత్రి ఎల్లయ్య, నానమ్మ కృష్ణమ్మ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి )** ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దూలపల్లి ప్రభుత్వ పాఠశాలలో బీఆర్ఎస్ నాయకుడు మంత్రి రఘునాథ్ సేవా కార్యక్రమం నిర్వహించారు. తన తాతయ్య మంత్రి ఎల్లయ్య, నానమ్మ కృష్ణమ్మ జ్ఞాపకార్థంగా పాఠశాల విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రఘునాథ్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువులను గౌరవించడంతో పాటు, వారు బోధించే విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం కూడా మన బాధ్యత అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. గురువుల సేవలను స్మరించుకునే ఉపాధ్యాయుల దినోత్సవం రోజున విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను అందించడం ఆనందంగా ఉందన్నారు. పిల్లల కోసం చేసే ప్రతి చిన్న సహాయం వారి భవిష్యత్తుకు పెద్ద అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్లేట్ల పంపిణీతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో ఎంతో సౌకర్యం కలగనుందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాన్ని చేపట్టిన మంత్రి రఘునాథ్ ను పాఠశాల సిబ్బంది, స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్, విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్ , మాజీ కౌన్సిలర్ దప్పు కిరణ్, మల్లేష్, పెంటయ్య,రాజు, మహేష్, మధు, జీతేందర్, నాగరాజు, రంజిత్, బాలాజీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ సంక్షేమ సంస్థలు సమన్వయంతో పనిచేయాలి: మంత్రి అజహరుద్దీన్





హైదరాబాద్, సెప్టెంబర్ 5: మైనారిటీల సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాలు, సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ సమస్యల పరిష్కారానికి వేగంగ చర్యలు తీసుకోవాలని మైనారిటీల సంక్షేమం, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ గారు అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో మైనారిటీల సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ సంస్థల చైర్మన్లు, శాఖాధిపతులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తగిన గుర్తింపు, ప్రచారం లభించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. తమ పరిధిలోని సమస్యలను జాబితా రూపొందించుకుని, వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరించుకోవాలని ఆదేశించారు.తాను తన వద్దకు వచ్చే ఫైళ్లను వెంటనే పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరిస్తున్నానని అజహరుద్దీన్ గారు తెలిపారు. అదే విధంగా అధికారులు కూడా తమ పనుల్లో వేగం పెంచాలని, 'సంక్షేమం' అనే పదానికి నిజమైన అర్థం వచ్చేలా పనిచేయాలని సూచించారు.సమీక్షా సమావేశంలో వక్ఫ్ బోర్డు, ఉర్దూ అకాడమీ, షాహీ మసీదు, , ఖాజీలకు సంబంధించిన అంశాలతో పాటు మైనారిటీల సంక్షేమ శాఖ పరిధిలోని ఇతర సంస్థలకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు.

ఈ సమావేశానికి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, మైనారిటీల సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, , కార్యదర్శి బి. షఫీఉల్లా, అధ్యక్షుడు ఫహీమ్ ఖురేషీ, హజ్ కమిటీ చైర్మన్ గులాం అఫ్జల్ బియాబానీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబైదుల్లా కోత్వాల్, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తదితర అధికారులు హాజరయ్యారు.మైనారిటీ సంక్షేమ సంస్థల చైర్మన్లు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వానికి విమర్శలకు తావులేకుండా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా ఫహీమ్ ఖురేషీ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రభుత్వ పనితీరుపై ప్రతిపక్షాలు విమర్శించేందుకు ఎలాంటి అవకాశం లేకుండా అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, పనితీరును వివరించే సమాచారంతో వక్ఫ్ బోర్డు అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, శ్మశానవాటికలు, సమాధుల స్థలాలకు సంబంధించిన వివాదాస్పద అంశాలు సహా పలు సమస్యలను కలెక్టర్ల సమావేశం అజెండాలో చేర్చాలని సూచించారు. తద్వారా ఇటువంటి సమస్యలను సకాలంలో పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. మైనారిటీల సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫీఉల్లా పలు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు, అత్యవసరంగా పరిష్కరించాల్సిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మైనారిటీల సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ సంస్థలు సజావుగా పనిచేసేందుకు వాటిని పరిష్కరించాలని కోరారు.తన శాఖ పరిధిలోని విభాగాల పనితీరుకు ఎలాంటి పరిపాలనా అవరోధాలు ఎదురుకాకుండా చూస్తానని మంత్రి అజహరుద్దీన్ హామీ ఇచ్చారు.

# ప్రెజెంటేషన్ హైస్కూల్‌లో ఘనంగా స్వయం పాలన దినోత్సవం

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతుల నిర్వహణ



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):** ప్రెజెంటేషన్ హైస్కూల్‌లో స్వయం పాలన దినోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల మేనేజర్ రెవ. సిస్టర్ ధన్యా జోసెఫ్, ప్రిన్సిపాల్ రెవ. సిస్టర్ జ్యోతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.స్వయం పాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను స్వీకరించి తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బాధ్యతలు, క్రమశిక్షణ, సమయపాలన, విద్యార్థుల పట్ల బాధ్యతలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు గురువులకు శుభాకాంక్షలు తెలిపారు.ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, గురువులను గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని అన్నారు. మేనేజర్ సిస్టర్ ధన్యా జోసెఫ్ విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ బాధ్యతాయుతమైన నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు.

# చలో ఇందిరాపార్క్--భూ హక్కుల కోసం మహా దీక్ష

## దీక్షలో పాల్గొన్న రామంతపూర్ బిజెపి డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్త






**ఉప్పల్,సెప్టెంబర్5,ప్రజాజ్యోతి:** భూ భారతి పేరుతో పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల భూములను సెక్షన్ 22ఎలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఆధ్వర్యంలో శనివారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన బీజేపీ మహా దీక్షలో పాల్గొన్న రామంతపూర్ బిజెపి నాయకులు భూ భారతి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరగాలి,భూ భారతి పేరుతో జరుగుతున్న భూదోపిడీని అరికట్టాలి, పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల భూములకు పూర్తి రక్షణ కల్పించాలి 22ఎ సమస్య కు శాశ్వత పరిష్కారం చూపాలి,భూ భారతి కాదు భూదోపిడీకి అడ్డుకట్ట వేయాలి, ప్రజల భూములపై కన్నేస్తే బీజేపీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుంది,

ఈ మహా దీక్షలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్,బిజెపి సీనియర్ నాయకులు రేవు నరసింహ కురుమ,దర్శనాల సుధాకర్, పలుగుల అంజయ్య పటేల్, బొడ్డుపల్లి ముత్యం, అల్లాడి నిరంజన్ గౌడ్, తమ్మలి రవి, ముఖేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొని ప్రజల భూ హక్కుల పరిరక్షణ కోసం తమ గళాన్ని వినిపించారు.

# పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ఆశీస్సులు,

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పంగ మహేందర్‌రెడ్డి కి శుభాకాంక్షలు



**ఉప్పల్,సెప్టెంబర్5,ప్రజాజ్యోతి:** బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పంగ మహేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి,ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.జన్మదినం సందర్భం గా ఎమ్మెల్యేను కలవడం పట్ల మహేందర్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకుని జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో కృష్ణమానచారి, జ్ఞానేశ్వర్, పంగ యాదగిరిరెడ్డి, భాష, యువరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పంగ మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు,

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### విద్యా వాలంటీర్లకు వేతనాల పంపిణీ



**మేడిపల్లి (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించారు. మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు పూలబొకేలు అందించి, శాలువాలతో సత్కరించారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని హరిశంకర్‌రెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేసేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు హరిశంకర్‌రెడ్డి వేతనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యప్రసాద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజిరెడ్డి, నాయకులు సత్యనారాయణ, మధు, కృష్ణయ్య, నర్సింహులు, శివరాజు, కళ్యాణ్, కృష్ణస్వామి, పాండు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

### కౌన్సిలర్ మధుసూదన్‌రెడ్డి

### ఇబ్రహీంపల్లిలో మొక్కల పంపిణీ



**చేవెళ్ల సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని 11వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డు కార్యాలయం వద్ద ఆయన ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి, వాటిని నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకంతో పచ్చదనం పెంపొందించడంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెద్ద అంబర్‌పేట సమస్యల పరిష్కారానికి చర్యలు




**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న పలు ప్రధాన సమస్యలను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈని ఆదేశించినట్లు పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ మాజీ వైస్‌చైర్మన్ సిద్ధంకి కృష్ణారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎస్ఈ ఆధ్వర్యంలోని ఇంజినీరింగ్ బృందం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు.పసుమాముల రోడ్డులోని స్మశానవాటిక అభివృద్ధికి అవసరమైన చర్యలు, నిధుల అంశాన్ని అధికారులు పరిశీలించినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని యూజీడీ ట్రంక్‌లైన్ లెవల్స్‌ను పరిశీలించి, లో-లైయింగ్ ఏరియాగా ఉన్న 4వ వార్డు నుంచి డ్రైనేజీ ట్రంక్‌లైన్‌కు అనుసంధానం చేసేందుకు అవసరమైన నిధులపై కూడా చర్చించినట్లు చెప్పారు.సూర్యవంశీ కాలనీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు పాత జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 750 ఎంఎం వ్యాసం కలిగిన డ్రైనేజీ లైన్‌ను పరిశీలించినట్లు తెలిపారు. సూర్యవంశీ కాలనీ ఎండ్ వరకు అదనంగా సుమారు 200 మీటర్ల లైన్ ఏర్పాటు చేస్తే సమస్యను త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉందని ఇంజినీరింగ్ అధికారులు పేర్కొన్నట్లు చెప్పారు.అలాగే ఎస్ఎన్‌డీపీ (రాచీణూ) కింద వరద కాల్వల నిర్మాణానికి అవసరమైన నిధుల విషయంపై కూడా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. ముఖ్యంగా బాతుల చెరువు నుంచి ఈదుల చెరువు వరకు, కార్ఖానా కుంట నుంచి పోచమ్మ ఆలయం వరకు వరద కాల్వల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, అధికారులతో సమన్వయం చేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని సిద్ధంకి కృష్ణారెడ్డి తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మల్కారం గ్రామ అధ్యక్షుడిగా కారుకొండ శ్రీకాంత్ మాదిగ ఎన్నిక



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం గ్రామం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా కారుకొండ శ్రీకాంత్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ మాదిగ, సెక్రెటరీగా నరేష్ మాదిగ, నరసింహ మాదిగ, నూతన కమిటీని జిల్లా ఇన్చార్జ్ రాచమల్ల చిట్టిబాబు, కొత్తూరు రమేష్ నూతన కమిటీని నియమించారు. ఇంత పెద్ద బాధ్యత నాకు అప్పచెప్పినందుకు రాచమల్ల చిట్టి బాబు, కొత్తూరు రమేష్, రాచమల్ల రాజు ,పెద్దగాడు భాస్కర్, మీ అందరికి నిఖిల్ నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎమ్మార్పీఎస్ ను మరింత బలోపేతం చేయడానికి మా వంతు కృషి చేస్తాను అని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గురువులకు ఘన సన్మానం.. విద్యార్థుల సంబరాలు!

### హోలీ స్పిరిట్ హై స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### గురువులకు కృతజ్ఞతల వెల్లువ.. విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే!




**షాబాద్, సెప్టెంబర్ 5: (ప్రజాజ్యోతి)** హోలీ స్పిరిట్ హై స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గౌరవం, కృతజ్ఞతలను చాటుతూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థులు చేసిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సంగీత మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, నైతికతను విద్యార్థులకు అందించడం ఉపాధ్యాయుల ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సంగీత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన చైర్ పర్సన్ ప్రవీణ్ కుమార్..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 05( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో స్టాంప్ డ్యూటీ నిధులు రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న భూగర్భ మురుగునీటి కాలువ పనులను లను శనివారం మున్సిపల్ చైర్పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. అలాగే 10వ వార్డులో ఐదు లక్షల మున్సిపల్ నిధులతో నిర్మిస్తున్న అండర్ డ్రైనేజ్ పనులను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అవసరం ఉన్నచోట దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ యోగేష్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కో- ఆప్షన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్రనే కీలకం: మల్‌రెడ్డి..

### ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు

### సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమని వెల్లడి...

### ఉపాధ్యాయులను గౌరవించడం మన సంప్రదాయం

### ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఎమ్మెల్యే అభినందనలు...



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 5 ప్రజా జ్యోతి:** గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో గురువులు అందిస్తున్న సేవలను కొనియాడారు. జ్ఞానాన్ని అందిస్తూ, విద్యార్థులకు మంచి విలువలు నేర్పుతూ సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్ 5 గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని, శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి అవార్డులు ప్రధానం చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న వారందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

# ఓటర్ల జాబితా లో వ్యత్యాసాలు ఉన్నవారు నేడు సరిచేసుకోవాలి..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 05( ప్రజా జ్యోతి )** పురపాలక సంఘం శంకర్ పల్లి పరిధిలో ఎస్ఐఆర్ కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాలో వ్యత్యాసాలు ఉన్న వారికి నోటీసులు జారీ చేసిన ఓటర్లకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో హియరింగ్ నిర్వహించారు. ఇట్టి హియరింగ్ లో అనివార్య కారణాల వలన హాజరు కాని వారీ కొరకు స్పెషల్ క్యాంపెయిన్ తేదీ. 05.09.2026-06.09.206 వరకు నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. కొత్త ఓటు కొరకు ఫారం 6, సవరణల కొరకు ఫారం7,8 లను సమర్పించాలని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ యోగేష్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి రాని కేసీఆర్ రాజీనామా చేయాలి.

### ఈసీఐఎల్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన ధర్నా




**ఉప్పల్,సెప్టెంబర్5,ప్రజాజ్యోతి:** కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఈసీఐఎల్ చౌరస్తాలో భారీ నిరసన ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తోటకూర వజ్రేష్‌యాదవ్, మందుముల పరమేశ్వర్‌రెడ్డి విచ్చేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొని నిరసన వ్యక్తం చేసిన గరిక సుధాకర్ తెలంగాణ ఓబిసి రాష్ట్ర కన్వీనర్,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.... కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదాలో జీతభత్యాల కోసం రూ.1.24 కోట్లు, భద్రత, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, ఇతర వసతుల కోసం మరో రూ. 21 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చు అవుతుందని ఈ సందర్భంగా నాయకులు తెలియజేసినారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ,మాజీ కార్పొరేటర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఎస్ సి సెల్,బీసీ సెల్, ఓ బి సి సెల్, మైనారిటీ మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.


# గురువులకు ఘన సన్మానం.. విద్యార్థుల సంబరాలు!

### హోలీ స్పిరిట్ హై స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### గురువులకు కృతజ్ఞతల వెల్లువ.. విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే!





**షాబాద్, సెప్టెంబర్ 5: (ప్రజాజ్యోతి)** హోలీ స్పిరిట్ హై స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గౌరవం, కృతజ్ఞతలను చాటుతూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థులు చేసిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సంగీత మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, నైతికతను విద్యార్థులకు అందించడం ఉపాధ్యాయుల ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సంగీత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.


# విద్యార్థుల తలరాతలు మార్చేది ఉపాధ్యాయులే.. దేశ భవిష్యత్తుకు పునాదులు వేసేది గురువులే: గూడ ఐలయ్య గౌడ్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి )** విద్యార్థుల తలరాతలు మార్చేది ఉపాధ్యాయులే దేశ భవిష్యత్తును పునాదులు వేసేది గురువులే కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ రోడ్ మేస్త్రి నగర్ నగర్ డివిజన్ మగ్దునగర్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ కార్యాలయంలో భారతదేశ తొలి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అంతర్జాతీయ ఖ్యాతి గడించిన మేధావి బడిబాట భవిష్యత్తును అందించి రాజనీతిగ్యుడు అయినా ఉపాధ్యాయునిగా పోషించిన పాత్ర చాలా గొప్పదని గురువు అనే పదానికి జ్ఞానముద్ర అందించిన మేధావి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన విద్యకు ప్రాధాన్యత ఇస్తూ విద్యతోటే సమాజం మారుతుందని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు స్థాపించి సంక్షేమ హాస్టల్ సన్న బియ్యం భోజనంతో ఆకలి తీరుస్తూ విద్య అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు భారతదేశంలో ప్రతి గ్రామంలో పాఠశాలలు ఏర్పాటు చేసింది ఉచిత విద్య అందించింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని గుర్తు చేశారు విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే పవిత్రమైన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని అన్నారు దేశంలోని సాంప్రదాయం సంస్కృతిని కాపాడుకుంటూ దేశ భవిష్యత్తును మార్చే శక్తి గురువులదని అన్నారు గత ప్రభుత్వం విద్యను ఉపాధ్యాయులను నిర్లక్ష్యం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధ్యాయుల పెండింగ్ డీఎలను వెంటనే ప్రకటించి గురువుల ఆశీర్వాదం పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ కాంగ్రెస్ నాయకులు బండి యాదగిరి మల్లారెడ్డి మహిళలు జయమ్మ సుశీల తదితరులు పాల్గొన్నారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ప్రైవేట్ కు దీటుగా సర్కార్ దవాఖాన.!

ఇబ్రహీంపట్నంలో నూతన 100 పడకల దవాఖాన
నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రంగారెడ్డి
సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు
ఆగమ్యగోచరంగా మారిన రోగుల పరిస్థితి...
డిప్యూటేషన్ పై వెళ్లిన వైద్యులను రప్పించిన ఎమ్మెల్యే..
ప్రస్తుతం ప్రతిరోజు 500 వరకు రోగులతో ఓపి.!
వెల్లడించిన సర్కార్ దవఖాన వైద్యులు







**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం కేంద్రంలో నూతనంగా నిర్మాణం అవుతున్న 100 పడకల సర్కార్ దవఖాన పనులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆకస్మిత తనకి నిర్వహించారు. దవఖాన పనులు ఆలస్యం కావడంతో అధికారులపై, కాంట్రాక్టర్ల పై ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కేంద్రంలో నూతనంగా చేపడుతున్న 100 పడకల సర్కార్ దవఖాన పనులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. దవఖాన పనులను పరిశీలించిన ఆయన వీలైనంత తొందరలో దవఖాన నిర్మాణం చేసి పేద ప్రజలకు అందించాలన్నదే తన బాధ్యత అని అన్నారు. దవఖాన పనుల అలసత్వం పై అధికారులపై, కాంట్రాక్టర్ పై అసహనం వ్యక్తం చేశారు. జనవరి నాటికి నిర్మాణ పనులను పూర్తి చేసి పేద ప్రజలకి అందించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు.

ప్రైవేట్ కు దీటుగా సర్కార్ దవఖాన...

ప్రైవేట్ కు దీటుగా సర్కార్ దవాఖానను నిర్మిస్తానని ఎన్నికల సమయంలో మాట ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారమే ప్రజలకు అన్ని వసతులతో కూడిన 100 పడకల దవఖాన నిర్మాణం చేస్తున్నామని అన్నారు. దవఖాన నిర్మాణం కోసం 50 కోట్లు కేటాయించామని అవసరం అయితే మరో 50 కోట్లు కేటాయిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో కనీస వసతులు లేని భవనం ఉండడంతో, అమాయక ఆడబిడ్డలు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి మహిళలు కుటుంబ నియంత్రణ కోసం ఇబ్రహీంపట్నం సర్కారు దవాఖానకు రావడంతో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా, కూని ఆపరేషన్ వికటించి ఆడబిడ్డలు ప్రాణాలు కోల్పోయారని, ఆ తల్లుల పిల్లలు అనాధలు అయ్యారని అన్నారు. ఆరోజు తీసుకున్న నిర్ణయం ప్రకారమే, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డలను బలి తీసుకున్న, ఆ భవనాన్ని నెల మట్టం చేసి, అన్ని వసతులతో కూడిన నూతన భవనాన్ని నిర్మిస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, పాత భవనాన్ని పడగొట్టి, నూతన భవనానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఆగమ్యగోచరంగా మారిన రోగుల పరిస్థితి...

డిప్యూటేషన్ పై వెళ్లిన వైద్యులను రప్పించిన ఎమ్మెల్యే..

శిథిలా వ్యవస్థలో ఉన్న దవాఖాన పరిస్థితి వల్ల, పేద ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వైద్యులు ఈ యొక్క భవనంలో కనీస వసతులు లేవు, సౌకర్యాలు లేవు అంటూ, విధులు నిర్వహించలేమని వేరొక చోటకి డిప్యూటేషన్ పై వెళ్లిపోవడంతో, దవాఖానాలో రోగుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ఎమ్మెల్యే అన్నారు. దాదాపు 35 మంది వైద్యులు ఉండాల్సిన దవాఖానలో ముగ్గురు నలుగురు వైద్యులు మాత్రమే విధులు నిర్వహిస్తుండగా రోగులు దవాఖాన వైపు రావడమే మానేశారని అన్నారు. దీంతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని, డిప్యూటేషన్ పై వెళ్లిన వైద్యుల గురించి సంబంధిత మంత్రితో చర్చించి వారందరినీ తిరిగి ఇబ్రహీంపట్నం సర్కార్ దవాఖానకు రప్పించడం జరిగింది. ప్రస్తుతం ప్రతిరోజు 500 వరకు రోగులు రావడంతో, ఓపి వైద్యం కొనసాగుతుందని తెలిపారు. త్వరలో 100 పడకల దవఖాన భవనం పూర్తిచేసి, అన్ని రోగాలకు ఒకే చోట వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్లు కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, చిలక మధుసూదన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు రావణమోని లింగం, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఆకుల యాదగిరి, నీళ్ల భాను గౌడ్, దారు రాఘవేందర్, ఇందూరి శ్రీనివాస్, వర్త్య రాందాస్, ఏఎంసి డైరెక్టర్ తాళ్ల మహేష్ గౌడ్, నేతలు భూపతిగళ్ళ మహిపాల్, ముత్యాల రాజశేఖర్ రావు, తాళ్ల శ్రీశైలం గౌడ్, రాచర్ల వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి చిన్న, పిట్టల యాదగిరి, పలు గ్రామాల సర్పంచులు, పలు శాఖల అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నల్లచెరువు దగ్గర గల బేబి పాశీడ్ ను సందర్శించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి,



**ఉప్పల్,సెప్టెంబర్5,ప్రజాజ్యోతి:** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ ఆధ్వర్యంలో ఉప్పల్ నల్లచెరువు బేబీ పాండ్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులతో పాటు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల శాఖ కమిటీ సభ్యులు ఉప్పల్ శాఖలో ఉన్న సమస్యలు చెప్పడం జరిగింది. ముఖ్యంగా బేబీ పాండ్ సుందరీకరణ ,ట్రాఫిక్ యొక్క సమస్యలు పరిశీలించారు ఉప్పల్ డిఈ వెన్నెల కుమార్ , ఏఈ రాజశేఖర్ ,వర్క్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి,ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు,ఏఎస్ఐ జైపాల్ రెడ్డి ,ఉత్సవ సమితి మల్కాజ్గిరి పార్లమెంట్ అధికార ప్రతినిధి మార్నేని ఫణిందర్, ఉప్పల్ శాఖ కన్వీనర్ ఆకుల రాకేష్, ఉప్పల్ శాఖ ఇన్చార్జి నామ శ్రవణ్ ,కో- కన్వీనర్లు బచ్చ శివ,ఎర్ర నర్సింగ్, కొక రవి వరుణ్, ఉత్సవ సమితి ఎలక్ట్రికల్ ఇంచార్జ్ అంబటి సందీప్,ఈ కార్యక్రమంలో పాల్గొని. ఉప్పల్లో ఉత్సవాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరగాలి అని ఉత్సవ సమితి సభ్యులు అధికారులకు తెలియజేయడం జరిగింది,

# సమాజ నిర్మాతలను తీర్చిదిద్దే శిల్పులు గురువులే

పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షుడు పొద్దుటూరి రవీందర్ గుప్తా
మేడిపల్లిలో టీచర్స్ డే టీచర్లకు ఘనంగా సన్మానం
గురువుల్ని గౌరవించడం సమాజానికి గౌరవప్రదం



**యాచారం: సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** విలువల తలకట్టుకు తలమానికం ఉపాధ్యాయ వృత్తి కాగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా గురుపూజ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. మేడిపల్లి జెడ్పీ హైస్కూల్లో పిఆర్జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధ్యక్షుడు పొద్దుటూరి రవీందర్ గుప్తా టీచర్లను ఘనంగా సన్మానించారు. టీచర్లందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల్ని సమాజానికి దోహదపడే ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దేది గురువులేఅని గురువుల్ని గౌరవించడం సమాజానికి ఎంతో గౌరవప్రదమని రవీందర్ చెప్పారు. సమాజ నిర్మాతలను తీర్చిదిద్దే ప్రధాన శిల్పులు గురువులే అని కొనియాడారు. విద్యార్థులలో క్రమశిక్షణ కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ప్రశంసించారు. చదువుతోపాటు సమాజంలో ఉత్తమ పౌరులుగా పెరిగేందుకు గురువులు మార్గనిర్దేశం చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం ఉదయశ్రీ, టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో కాలయాపన
అబద్దాలతోనే కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి
శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి
హామీల అమలులో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రాజేంద్రనగర్ లో విద్యార్థులతో బిఆర్ఎస్ భారీ ర్యాలీ
ర్యాలీలో పాల్గొన్న శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన 420 హామీలు మరిచిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు రాజేంద్రనగర్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాలతో శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో తలపెట్టిన విద్యార్థుల మహా ధర్నా లో భాగంగా రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తా నుండి బుద్వేల్ లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పాల్గొని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. విద్యార్థులకు ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకుండా ఉన్న దరిమిలాని గుర్తుచేశారు. గతములో రాహుల్ గాంధీ తో మీటింగ్ పెట్టి మరీ నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటించారు, అందులో మరీ ముఖ్యముగా విద్యార్థులకోసం ఫీజు రియంబర్స్మెంట్ అలాగే చదువుకునే విద్యార్థులకు స్కాలర్షిప్ లాంటి సదుపాయాల కలపన వంటివి ప్రకటించారు. కానీ నేటికీ విద్యా శాఖ మంత్రిగా ప్రస్తుత ముఖ్యమంత్రి గారే ఉన్న కూడ నేటికీ ప్రభుత్వం ఏర్పడి 1000రోజులు అయిన వాటిని పేద విద్యార్థులకు అందించే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయని ప్రభుత్వాని గద్దె దింపే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటము ఆపదని తెలియచేసారు.

ఈ కారిక్రమములో నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి, వెంకటేష్,కుమార్,నరేందర్, నాగరాజు,పోయిల జీవన్ దాస్, ఎడ్లకాడి సూర్యం, వీర్లపల్లి నవీన్, యాదయ్య, వెంకటరెడ్డి, తిరుపతి రెడ్డి, రాము యాదవ్, రమేష్ ముదిరాజ్, ప్రేమ్, రవీందర్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాటేదాన్ డివిజన్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్లో శ్రీ కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. ఈ కృష్ణాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ హాజరై అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉట్టి కొట్టడం,కోలాట నృత్యాలు, శక్తి వేషాలు, డీజే వాయిద్యాల మధ్య శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శోభయమానంగా జరిగాయి. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సర్వ మానవాళికి దిక్సూచి చూపిన కృష్ణ భగవానుడి కృష్ణాష్టమి వేడుకలు మన కాటిదాన్ డివిజన్లో ఇంత పెద్ద ఎత్తున జరగడం సంతోషకరమని పేర్కొన్నారు. భక్తులు, వివిధ సంఘాల నేతలకు ధన్యవాదాలు తెలిపారు, శ్రీకృష్ణుడు తన లీలలతో జ్ఞానం, భక్తి, యోగం మోక్షం మానవాళికి సందేశాన్ని ఇచ్చిన శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు జరుపుకోవడం ద్వారా శ్రీకృష్ణుడు చెప్పిన భగవద్గీత యొక్క సందేశాలను మన జీవితంలో పాటించే విధంగా ప్రతి సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలు జరుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, వెంకటన్న గుప్తా, అశోక్ కుమార్, సెంట్రింగ్ శంకర్, నరసింహ, కింగిరి శేఖర్, ప్రవీణ్, సన్నీ, రామకృష్ణ, నరేష్,శ్రీను, ముంబై రవి, తిమ్మప్ప, సంతోష్, రాజు, సురేష్ ,జితేష్, దీపక్, వికాస్, ఇస్మాయిల్, రాజు, సోను, వేదాంత, వినోద్, దిలీప్, ఆకాష్, వరుణ్, పెద్దలు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముఖం చూడని కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత పదవిలో ఉండే నైతిక హక్కు లేదు

**1000 రోజులుగా ప్రజలకు దూరంగా ఉన్నందుకు వెంటనే రాజీనామా చేయాలి: డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**

**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉంటే వారి పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ మాత్రం ఫామ్‌హౌస్‌కే పరిమితమై ప్రజలకు పూర్తిగా దూరమయ్యారని మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రజా సమస్యలపై స్పందించలేని, ప్రజల మధ్యకు రాలేని కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత పదవిలో కొనసాగేందుకు నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద కేసీఆర్ రాజీనామా డిమాండ్‌తో భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

తెలంగాణలో రైతులు పంట నష్టాలతో, యువత ఉద్యోగాల కోసం, నిరుద్యోగులు ఉపాధి అవకాశాల కోసం, మహిళలు భద్రత కోసం, పేదలు సంక్షేమ పథకాల కోసం ఎదురుచూస్తుంటే ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఒక్కరోజైనా వారి మధ్యకు వచ్చి సమస్యలు అడిగిన దాఖలాలు లేవని వజ్రేష్ యాదవ్ విమర్శించారు. అసెంబ్లీకి హాజరుకాకుండా, ప్రజా సమస్యలపై ఉద్యమించకుండా, ప్రభుత్వాన్ని నిలదీయకుండా కేవలం రాజకీయ వ్యాఖ్యలకే పరిమితమవడం కేసీఆర్ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రజల ఓట్లతో గెలిచి ప్రతిపక్ష నేత హోదా పొందిన కేసీఆర్, ఆ బాధ్యతను నిర్వర్తించకుండా ప్రజలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షం అంటే ప్రజల గొంతుక కావాలని, కానీ కేసీఆర్ మాత్రం ప్రజా వ్యతిరేక వైఖరితో ప్రతిపక్ష వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. "ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం లేకపోతే, ప్రజల వద్దకు వచ్చే తీరిక లేకపోతే, అసెంబ్లీలో ప్రజల తరఫున మాట్లాడే బాధ్యత తీసుకోలేకపోతే ప్రతిపక్ష నేత పదవిని వెంటనే వదులుకోవాలి. తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ పదవిని కాపాడుకోవడం సరికాదు" అని తోటకూర వజ్రేష్ యాదవ్ డిమాండ్ చేశారు.మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, డివిజన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఇందిరాపార్క్‌కు తరలివచ్చి ధర్నాను విజయవంతం



చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పీర్జాదిగూడలో బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ

## ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు తక్షణమే విడుదల చేయాలి - మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**మేడిపల్లి (ప్రజా జ్యోతి)** : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యలను గాలికొదిలేసిందని ఆరోపిస్తూ మేడ్చల్ నియోజకవర్గం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాడిగూడల్, మేడిపల్లి డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నాయకత్వంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ ర్యాలీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో విద్యారంగం పూర్తిగా కుదేలైందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే విద్యా సమస్యలను పరిష్కరిస్తామని, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని హామీలిచ్చిన కాంగ్రెస్, పాలన మొదలై ఇన్ని రోజులవుతున్నా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు కాలేజీల్లో సర్టిఫికెట్లు అందక, తల్లిదండ్రులు ఆర్థిక భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడటం తగదని హెచ్చరించారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేసి జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే, రాబోయే రోజుల్లో విద్యార్థి లోకంతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, సీనియర్ నాయకులు జావీద్



ఖాన్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, యూబీఏ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్, జగన్ రెడ్డి, వీరమళ్ళ జగన్నాధం, శశిధర్ రెడ్డి, అశోక్, సతీష్, కిరణ్ నాయక్, పాశం నరేందర్ రెడ్డి, సోమేశ్, అక్షిత్, వెంకట్, నారాయణ రెడ్డి, అమర్ పటేల్, తిరుమలేష్, మధు,జమీర్, కిరణ్ గౌడ్, వారికల శ్రీనివాస్, చిరంజీవి, రమేష్, కైసర్, అనిల్, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్

జంగోనిగూడలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు





**కొత్తూరు సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామ పరిధిలోని జంగోనిగూడలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి, శ్రీ పోచమ్మ తల్లి, శ్రీ శీతలా బొడ్రాయి నాభిశిల ప్రతిష్ఠ, శ్రీ మైసమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ ప్రతిష్ట మహోత్సవానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ హాజరై అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు రవీందర్ యాదవ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ..అమ్మవారి ఆశీస్సులతో జంగోనిగూడ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సమృద్ధులతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామంలో భక్తి, ఆధ్యాత్మికతతో కూడిన ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి,మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్,మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,సర్పంచులు మంజుల యాదగిరి,జెట్ట కుమార్, మాజీ సర్పంచ్ శ్రవణ్ పట్వారీ, నాయకులు కుమార్ గౌడ్, శ్రీశైలం,మల్లేష్ యాదవ్, శ్రీను, రజినీకాంత్, చందు, శ్రీనివాస్, శ్రీకాంత్, పాపయ్య యాదవ్, రవి నాయక్, ఈశ్వర్, శేఖర్, ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నుండి చలో ఇంద్ర పార్క్ ధర్నాకు తరలి వెళ్లిన బిజెపి నాయకులు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయం నుండి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం మండలంలోని భూ బాధితులు డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలతో భారీ జన సమీకరణతో హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్, పార్టీ ముఖ్య నాయకులు తలపెట్టిన 22/ఏ భూ భారతి బిజెపి మహాదీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పరిధిలోని బహదూర్ గూడ భూ బాధితులు తో నిర్వహించిన తీరు జరిగిన సంఘటన రైతుల




ఆవేదన గుర్తు చేస్తూ మధ్యతరగతి కుటుంబాలు, పేదలు మరియు రైతుల నిజమైన ప్రైవేట్ భూములను 'సెక్షన్ 22ఏ' పరిధిలోకి చేర్చి లాక్కోవాలని కుట్ర పన్నుతున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే అంతం తప్పదు అని ప్రజల భూములను లాక్కోవడానికి ప్రయత్నించిన ఏ ప్రభుత్వమూ లేదా పాలకుడూ పరిణామాల నుండి తప్పించుకోలేదు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 'ధరణి' ద్వారా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తున్నారని అన్నారు. హైడ్రా, 22ఏ వంటి చర్యల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల భూముల విషయంలో భయాందోళనలను సృష్టిస్తోందన్నారు. సెక్షన్ 22ఏ పరిధిలో ఉన్న భూములన్నింటినీ వెంటనే సమీక్షించాలని మరియు అర్హత ఉన్న ప్రతి ఆస్తిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు, డివిజన్లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ పాలన విఫలం బి ఆర్ ఎస్ నాయకుల ర్యాలీ





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** శనివారం ఉమ్మడి మియాపూర్ డివిజన్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో జెపి నగర్ నగర కూడలి లో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనపై, బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు, కూకట్పల్లి శాసనసభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కృష్ణ రావు సూచన మేరకు,అసమర్థ కాంగ్రెస్ పాలన కు నీరసంగా జెపి నగర్ నుండి,సాయి రామ్ నగర్ కాలనీ డీకే ఎనక్లేవ్ మీదుగా నిరసన ర్యాలీ జరిపి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ సభ్యులు మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కృష్ణారావు అన్న పాల్గొని అల్లూరి సీతారామరాజు విగ్రహం కు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం కు పూలమాల సమర్పించి 1000 రోజుల కాంగ్రెస్ పాలన లో అమలు కాని 420 బూటకపు హామీ లతో ప్రజలను మోసం చేయటాన్ని ఖండిస్తూ. ప్రజలకు చేరవలసిన పథకాలను అందచేసేవరకు ఈ నిరసన వెల్లువ ఆగదు బి ఆర్ ఎస్ పార్టీ నిరంతర ప్రజల పక్షాన ఉండి పోరాడుతుంది అని 44 సర్వే నంబర్ ను 22 ఏ నుండి తొలగించి వారికి ఉపశమనం కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మాజీ కార్పొరేటర్లు రంగారావు,కొమరిశెట్టి సాయిబాబా అన్నా, నవతరెడ్డి,పురుషోత్తం యాదవ్ కలిదిండి రోజా,గోపరాజు శ్రీనివాసరావు బి.ఎస్.ఎన్ కిరణ్ యాదవ్,శివరాజ్ ,శ్రీధర్, జహంగీర్, సంతోషరెడ్డి, నర్సింగ్, వడ్డెరాజ్ , మెడల్స్ శ్రీను, రవి యాదవ్,వాలా హరీష్ రావు, రామక్రిష్ణ గౌడ్,విజయారెడ్డి,శ్రీనివాసరెడ్డి, సుబ్బరాజు,సంజీవరెడ్డి ఉద్యమకారులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాలొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరులో స్మార్ట్ రేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే

**కొత్తూరు సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం కొత్తూరు మున్సిపాలిటీ కార్యాలయంలో కొత్తూరు మండల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించడంతో పాటు అవసరమైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ ద్వారా అందించే బియ్యం నాణ్యత సరిగా లేక పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే విమర్శించారు. గల్లీగల్లీలో దళారులు ఆటోల్లో వచ్చి పేదల వద్ద



నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసేవారని, అనంతరం రైస్ మిల్లర్లు ఆ బియ్యాన్ని కొనుగోలు చేసి పాలిష్ చేసి తిరిగి మార్కెట్‌లో విక్రయించేవారని ఆరోపించారు. ప్రజలకు నాణ్యమైన బియ్యం అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఇంకా రేషన్ కార్డులు పొందని అర్హులైన కుటుంబాలకు కూడా కార్డులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత పారదర్శకంగా,



సులభంగా సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు తహసీల్దార్ ముంతాజ్ బేగం,మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి, కొత్తూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,సర్పంచులు దయానంద్ గుప్తా,శ్రీరాములు,గోవింద్, విష్ణు,నాయకులు నర్సప్పగూడ క్రిష్ణ,అగీర్ రవికుమార్ గుప్తా,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజులు.. ఉద్యోగాలు.. స్కూటీలు.. హామీలేవీ?

## యూత్ డిక్లరేషన్ అమలేదీ?

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై చేవెళ్లలో బీఆర్ఎస్ నిరసన ర్యాలీ

**చేవెళ్ల సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ దేశమోళ్ల ఆంజనేయులు విమర్శించారు. హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం చేవెళ్ల పట్టణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులతో నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం చెందిందని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన యూత్





డిక్లరేషన్‌ను అమలు చేయడంతో పాటు విద్యార్థినులకు హామీ ఇచ్చిన స్కూటీలను వెంటనే అందించాలని కోరారు.

'యువతను మోసం చేస్తే ఊరుకోం'

హామీల అమలులో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని పెద్దోళ్ల ప్రభాకర్ ఆంజనేయులు ఆరోపించారు. విద్యార్థులు, నిరుద్యోగులు, యువత సమస్యలపై బిఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. హామీలను వెంటనే అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ర్యాలీలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులు



పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రభుత్వ తీరును నిరసించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్, విద్యార్థినులకు స్కూటీల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రామా గౌడ్, కౌన్సిలర్ దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, దప్పు సువర్ణ చందు, గోనే కరుణాకర్ రెడ్డి, తలారి యాదయ్య, బ్యాగరి నర్సింలు, అనంత్ రెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, చందు, చాకలి కృష్ణ, దండు సత్యం, ఉరడి రాంప్రసాద్, తోట చంద్రశేఖర్, ఎండి జాహిద్, ఊరడి నర్సింలు, శేరి రాజు, రామస్వామి, శంకర్, శ్యామ్ రావు, పృధ్వీరాజ్, అసిఫ్, సయ్యద్ హైమద్, ఉపేందర్‌రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రవికుమార్, మహేందర్, చాకలి గూడెం పాండు, శంకరయ్య, రాం చంద్రయ్య, ఎల్లేష్, ప్రవీణ్, రాజు, మథిన్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట మండలం సంతాపూర్ గ్రామంలో ఘనంగా పానకాల లక్ష్మీ నరసింహస్వామి జాతర

ప్రకృతి రమణీయతకు ప్రతీకగా సంతాపూర్ పానకాల లక్ష్మీ నరసింహస్వామి జాతర

మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి





**కేశంపేట సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండలం సంతాపూర్ గ్రామంలోని కొండపై, ప్రకృతి రమణీయమైన అటవీ ప్రాంతం మధ్య కొలువై ఉన్న శ్రీ పానకాల లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నేడు జాతర, ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అటవీ అందాల మధ్య కొండపై వెలసిన పానకాల లక్ష్మీ నరసింహస్వామి ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కేశంపేట మాజీ జడ్పీటీసీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బార్కం యాదయ్య పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ పాలనలోనే ప్రజా సంక్షేమం అభివృద్ధి: మార సురేష్

**ఫామ్ హౌస్ కే పరిమితమైన పదేళ్ల పాలన.!**
**1000రోజుల ప్రజాపాలనను తేడా గమనిస్తున్నారు**
**బిఆర్ఎస్ పాలనలో హామీలు గాలికొదిలిన మంచిరెడ్డి**
**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదు**
**పదేళ్ల బిఆర్ఎస్ పాలన అవినీతి మయం**
**ధనిక రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన వైనం**
**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్**
**ఆరుట్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం**



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి:** పది సంవత్సరాల ఫార్మ్ హౌస్ పాలనకు 1000రోజుల ప్రజాపాలనకు తేడా ప్రజలు గమనిస్తున్నారని మార సురేష్ అన్నారు. పది సంవత్సరాల ఫార్మ్ హౌస్ పాలనకు కాంగ్రెస్ ప్రజా పాలనకు తేడా ప్రజలకు తెలుసునని, పది సంవత్సరాలు కెసిఆర్ కుటుంబం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్రాన్ని దోచుకొని, మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్ అన్నారు. శనివారం ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కెసిఆర్ మాట ఇచ్చి తుంగలో తొక్కిన హామీలను మరిచిపోయి మాట్లాడుతున్న మంచిరెడ్డి కిషన్ రెడ్డికి, పది సంవత్సరాలు అధికారంలో ఉండి చేయలేని పనులను 1000 రోజుల్లోనే ప్రజా ప్రభుత్వం చేస్తున్న పనులు కనబడట్లేదా అని ప్రశ్నించారు. సోనియాగాంధీ మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే, ఉద్యోగులకు సమయానికి జీతాలు, ఫింఛన్లు ఇవ్వలేని పరిస్థితిని గత ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తరువాత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ప్రతీనెల ఒకటో తారీకున జీతాలు ఇస్తూ కెసిఆర్ చేసిన అప్పులను తీరుస్తున్నాడని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని వాగ్దానాలు చేశారని, ఏ ఒక్క ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వలేదు, ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే 8లక్షల ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, కొత్తగా 15లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని పేర్కొన్నారు. పదేళ్లలో ఎన్నడూ ఆలోచన చేయని సన్నబియ్యంను రేషన్ షాపుల ద్వారా పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

గత పదేళ్లలో మహిళలను చిన్నచూపు...

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మహిళలను చిన్నచూపు చూశారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లకు ఉచిత కరంటు ఇస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. రైతుల చేతులకు బేడీలు వేసిన ఘనత గత ప్రభుత్వాన్నిది.... రైతులకు కనీస మద్దతు ధర ఇస్తామంటూ ప్రతీ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీలను ఇచ్చారని, ఏఒక్కటీ నెరవేర్చకుండా రైతుల చేతులకు బేడీలు వేసి, వరి వేస్తే ఉరి అంటూ ప్రకటనలు చేస్తూ రైతులను మోసం చేశారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రెండు లక్షల లోపు రైతుల రుణాలను మాఫీ చేసిందని, రైతు భరోసా సాయం పెంచిందని సన్న వడ్లకు క్వింటాలు 500 బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుందని అన్నారు. బిఆర్ఎస్ ఇంటికొక ఉద్యోగం నిరుద్యోగ భృతి అంటూ అధికారంలోకి వచ్చి కెసిఆర్ కుటుంబానికి ఉద్యోగాలు ఇచ్చుకున్నారని, నిరుద్యోగులకు బర్రెలు గొర్రెలు అంటూ మోసం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల్లోనే 72వేల ప్రభుత్వ ఉద్యోగ నియామకం చేశారని, ఇంకా వేల పోస్టులు భర్తీ దశలో ఉన్నాయని అన్నారు. కెసిఆర్ అధికారంలో కేజీ టు పీజీ ఉచిత విద్య అంటూ దొంగ హామీలిచ్చి, పదేళ్ల పాలనలో విద్యా రంగాన్ని నాశనం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అల్పాహార భోజనాలతో ప్రభుత్వ విద్యను పటిష్టం చేస్తున్నారని అన్నారు. పదేళ్లలో ఏనాడూ అమరవీరుల కుటుంబలను ఉద్యమకారులను పట్టించుకోలేదని, రేవంత్ రెడ్డి వారి త్యాగాలకు గుర్తింపు ఇస్తున్నారని అన్నారు.

కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు పంచుకొని తిన్నారని ప్రతీ పథకంలో స్కామ్ లు జరిగాయాని ఆరోపించారు. ఆరుట్ల గ్రామంలో గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ కార్యాలయాలు స్కూల్ బిల్డింగులు గ్రామీణ బిటి రోడ్లు సిసి రోడ్లతో అభివృద్ధి జరిగిందని, మళ్ళీ ఇపుడే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల వార్డు సభ్యులు ఎండి ఇమ్రాన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా గౌడ్, బుట్టి కృష్ణ, ఆర్ల మల్లేష్, ఆమంచ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే శంకర్**




**కేశంపేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి )ప్రతినిధి** ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతున్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో మండలంలోని అన్ని గ్రామాల లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల ఆయంలో కొత్త రేషన్ కార్డులు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని, దీనిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు అందించాలని సంకల్పంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పది సంవత్సరాల పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంలో విఫలమైనట్లు తెలిపారు. గత పాలనలో జరిగిన పొరపాట్లను దృష్టిలో ఉంచుకొని పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామా సర్పంచులకు నాయకులకు సూచించారు. గత ప్రభుత్వం లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో విఫలం కావడంతో, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించి ప్రాజెక్టు పనులు ప్రారంభించడానికి నిధులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్ణాకర్,మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, మాజీ అధ్యక్షులు గూడ వీరేశం, గుండ్రాతి రమణ గౌడ్, సర్పంచులు పల్లె ఆనంద్ కుమార్,సురేష్ రెడ్డి, భాస్కర్ గౌడ్, అఖిల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నాగేశ్వర్ నాయకులు రాగుల పెంటయ్య, గిరి యాదవ్, శ్రీనాథ్, రాములు, పర్వతాలు, లింగం ,తుమ్మల గోపాల్, రాజేందర్ రెడ్డి ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

# విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి!

**పదో తరగతి పాసైన విద్యార్థులకు రూ.10 వేలు ఎక్కడ..?**
**స్కూటీలు ఎక్కడ..? తులం బంగారం ఎక్కడ..?**
**రాష్ట్రంలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి నువ్వేనా..?**
**బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి:** విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులతో కలిసి ఇబ్రహీంపట్నం సాగర్ హైవేపై నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో పదో తరగతి పాసైన విద్యార్థులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందిస్తామని, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని హామీలు ఇచ్చారని, కానీ వాటి అమలు ఏమైందని ప్రశ్నించారు. "విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకూడదు. ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల సమయంలో మహిళలకు తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. "రాష్ట్రంలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి బాధ్యతలు ఎవరు నిర్వహిస్తున్నారు..? విద్యార్థుల సమస్యలను పట్టించుకునే వారే లేరా..?" అంటూ ప్రభుత్వంపై ప్రశాంత్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసన ర్యాలీలో బీఆర్ఎస్వీ నాయకులు రాజ్ కుమార్, శివ సాయి, జెర్కొని రాజు, నిట్టు జగదీష్,మున్సిపల్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి,నాయకులు, బీఆర్ఎస్వీ నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విభిన్న బోధనా ప్రతిభకు పురస్కారం!

**ఆలూరు టీచర్ జి. వీరప్పకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు--2026**




**చేవెళ్ల సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి)** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ.. వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో విశేష కృషి చేస్తున్న ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లిష్) జి. వీరప్పకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం--2026 దక్కింది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శ్రీ ఇందు ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో వీరప్పను ఘనంగా సన్మానించారు. జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, డీఈఓ వెంకటేశ్వర్లు, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. బోధనలో ప్రతిభతో పాటు విద్యార్థుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్నందుకు వీరప్పకు ఈ అవార్డు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, మండల విద్యాశాఖ అధికారులు ఆయనను అభినందించారు.

# ఉప్పల్ లో 'సహచరి సురక్ష' కార్యక్రమం



**ఉప్పల్,సెప్టెంబర్5,ప్రజాజ్యోతి:** మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం లో 'సహచరి సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ వై. రామలింగారెడ్డి హాజరై పొదుపు సంఘాల మహిళలకు మహిళల భద్రత, రక్షణ, చట్టపరమైన హక్కులు, పోలీసుల సహాయంపై అవగాహన కల్పించారు. మహిళలు తమకు ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించి తక్షణ సహాయం పొందాలని సీఐ సూచించారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మాధక ద్రవ్యాల నియంత్రణకు సహకరించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమ పిల్లలను డ్రగ్స్ దూరంగా ఉంచాలని, చిన్న తనం నుంచే వారిని ఒక కంట కనిపెట్టాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. అపరిచితుల నుంచి పోన్ కాల్ స్వీకరించ వద్దని, డిజిటల్ అరెస్టులు పేరుతో బెదిరింపు లకు పాల్పడుతున్నారని, అటువంటి వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. మహిళలు నిర్భయంగాపోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. మీ ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పలు సంఘటనలు వివరించారు. ఈ కార్యక్రమం లో పొదుపు సంఘాల మహిళలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేత

**మహిళా సంఘం ఆధ్వర్యంలో 26 మందికి అందజేసిన సర్పంచ్ శ్రీరాములు**



**కొత్తూర్ సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ స్కూల్ 26 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫాం కుట్టించి సర్పంచ్ బోకుల శ్రీరాములు చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ లావణ్య,హెచ్ఎం సత్యం, ఉపాధ్యాయులు నరసింహ, ప్రసన్న వాని, అంగన్వాడీ టీచర్,శోభ,సంధ్య,శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం:మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

మేడిపల్లి జెడ్పీ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఉపాధ్యాయులను సత్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

విద్యార్థులను సర్వోత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం: హెచ్ఎం సత్యప్రసాద్

విద్యా వాలంటీర్లకు వేతనాలు అందజేసిన దొంతిరి హరిశంకర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్5,ప్రజాజ్యోతి:** సమాజ నిర్మాణం లో విద్యార్థుల అభ్యున్నతికి దారితీసే విద్యా వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని,వారి సేవలు చిరస్మరణీయమని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పేర్కొన్నారు.ఉపాధ్యాయ దినోత్సవాన్నిపురస్కరించుకుని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పాఠశాలలోని ప్రాథమికఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలు,పూలబొకేలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ.ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలుస్తారని అన్నారు.విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలే కాకుండా నైతిక విలువలు,క్రమశిక్షణ,సామాజిక బాధ్యతలను నేర్పించి సమాజం లో ఉన్నత స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు.ఉపాధ్యాయుల కృషి అభినందనీయం:హెచ్ఎం సత్యప్రసాద్ మాట్లాడుతూ... ఉపాధ్యాయుల దినోత్సవం రోజున ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సత్కరించడం ఎంతో సంతోషదాయకమని తెలిపారు. పాఠశాల విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.పాఠశాల అభివృద్ధికి,విద్యా వాలంటీర్ల వేతనాలకు సహకరిస్తున్న పూర్వ ప్రజాప్రతినిధులకు స్థానిక నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం, హెచ్ఎం సత్యప్రసాద్ సమక్షం లో పాఠశాలలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి వేతనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం ఆగదు

రాష్ట్రంలో అరాచక కాంగ్రెస్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

బీజేపీ మహాదీక్షలో పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి

బీజెఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి దీక్ష పార్టీ ముఖ్య నేతలతో కలిసి సంఘీభావం




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని మండిపడ్డారు బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.శనివారం హైదరాబాద్ ధర్నా చౌక్‌లో బీజేపీ ఎమ్మెల్సీ నేత మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, 22ఏలో అక్రమంగా చేర్చిన పేదల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన బీజేపీ మహాదీక్షలో పార్టీ ముఖ్యనేతలతో కలిసి జూటూరు కీర్తిరెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ మహాదీక్షలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు,ఎంపీలు డి.కె. అరుణ,ఈటల రాజేందర్,కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రఘునందన్ రావుతో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.ఈసందర్భంగా జూటూరు కీర్తిరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో అరాచక పాలన,అసమర్థ పాలన నడుస్తోందని మండిపడ్డారు. ఓ పక్క అభివృద్ధి అంటూ హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చిన రేవంత్ రెడ్డి ఇప్పుడు 22ఏ పేరుతో పేదల భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు. ఏం సాధించారని సంబరాలు..?రోజుకో పనికిమాలిన నిర్ణయంతో.. అరాచకపాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి... ఏం సాధించారని 1000 రోజుల సంబరాలు చేసుకుంటోంది?అని ఆమె ప్రశ్నించారు.హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చినందుకా? లేక 22ఏ పేరుతో నిరుపేదల భూములను నిషేధిత జాబితాలో చేర్చి వారి జీవితాలను రోడ్డున పడేసినందుకా?అని నిలదీశారామె.పొంగులేటి రాజీనామా చేయాలి 22ఏ జాబితా విషయంలో తప్పులు జరిగాయని స్వయంగా ప్రభుత్వంలోని రెవెన్యూ శాఖ మంత్రి అంగీకరించడమే కాదు ప్రజల్ని క్షమాపణ కోరడం అంటే.. మీరు తప్పు చేసినట్లు కాదా అని నిలదీశారామె.. ఇప్పటికైనా ఆ తప్పులు సరిదిద్దాలని డిమాండ్ చేశారు. లేకుండే అందుకు బాధ్యత వహిస్తూ మంత్రి పొంగులేటి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మీకు రోజులు దగ్గర పడ్డాయి రేవంత్ రెడ్డి!రాష్ట్రంలో అరాచక కాంగ్రెస్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని జూటూరు కీర్తిరెడ్డి హెచ్చరించారు.ప్రజలు మిమ్మల్ని నమ్మి అధికారం ఇస్తే.. మీకు ఓట్లేసిన పాపానికి వారినే ఇబ్బందులకు గురిచేస్తారా?వారి ఇళ్లు, భూములు,హక్కులపై దాడి చేస్తున్న రేవంత్‌కు రోజులు దగ్గర పడ్డాయని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారన్నారు.న్యాయం జరిగే వరకు పోరాటం..ఖబర్దార్ రేవంత్ రెడ్డి.. పేదల పక్షాన భారతీయ జనతా పార్టీ అండగా నిలుస్తుంది స్పష్టం చేశారు.శనివారం చేపట్టిన మహాదీక్షతో ఈపోరాటం ముగియదన్నకీర్తిరెడ్డి.. 22ఏ బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు అడుగడుగునా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని జూటూరు కీర్తిరెడ్డి స్పష్టం చేశారు.

# హామీల అమలులో విఫలమైందంటూ మల్కాజ్‌గిరిలో భారీ నిరసనలు.....

**కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి!**

**అల్వాల్, సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో శనివారం పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పిలుపు మేరకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు.ఎన్నికల సమయంలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, పేదలు, మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. విద్యార్థులు, యువత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కానాజిగూడ పెట్రోల్ బంక్ నుంచి సుమారు 600 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. భూదేవి నగర్, వెంకటాపురం పీజేఆర్ విగ్రహం, ఎం.ఆర్. కృష్ణ రోడ్, జె.జె. నగర్, సత్య పెట్రోల్ బంక్, మీ-సేవ అల్వాల్, ఐ.జి. విగ్రహం, అంబేద్కర్ నగర్, సూర్యనగర్, మచ్చబొల్లారం, బొల్లారం గేట్ మీదుగా ర్యాలీ తెలంగాణ తల్లి విగ్రహం వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, యువతకు ఉద్యోగాల కల్పన, ఉద్యోగ క్యాలెండర్ అమలు, విద్యార్థులకు స్కూటీల పంపిణీ, యూత్ డిక్లరేషన్ అమలు వంటి హామీలను వెంటనే నెరవేర్చాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, పేద కుటుంబాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంతో పాటు ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, హామీల అమలు కోసం బీఆర్ఎస్ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.



# జీఓ 22-ఏపై బీజేపీ మహాధర్నా




**అల్వాల్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)** జీఓ నంబర్ 22-ఏ అమలుతో అల్వాల్ సర్కిల్‌లోని పలు కాలనీలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శుక్రవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో నిర్వహించిన 'చలో ఇందిరాపార్క్' మహాధర్నాలో అల్వాల్ ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకులు, కాలనీ ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వేణుగోపాల్ నగర్, మంగాపురం కాలనీ, ఆనంద్‌రావు నగర్, జానకీనగర్, వాసవీనగర్, రామ్‌నగర్‌తో పాటు మచ్చబొల్లారం, అల్వాల్, వెంకటాపురం డివిజన్లలోని పలు కాలనీలకు సంబంధించిన సర్వే నంబర్లను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల నివాసితులు, ఫ్లాట్ యజమానులు, ఆస్తి యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.డమ్మాయిగూడ--ఓల్డ్ అల్వాల్ పరిధిలోని సర్వే నంబర్ 52లో రెండు గుంటలు, సర్వే నంబర్ 55లో నాలుగు గుంటల భూమికి సంబంధించిన హెచ్ఎండబ్ల్యూఎస్ నీటి వర్క్స్ తదితర అంశాల ప్రభావం విస్తృతంగా ఉన్న నివాస ప్రాంతాలపై పడుతోందని వారు తెలిపారు. అలాగే హట్ రిజిస్ట్రేషన్లు, రైల్వే సంబంధిత అంశాలు, కొత్తగా చేర్చిన ఇతర ఆంక్షలపై కూడా వారు ఆందోళన వ్యక్తం చేశారు.ధర్నా చౌక్‌లో కాలనీ ప్రతినిధులు బీజేపీ నాయకులతో కలిసి తమ సమస్యలపై లిఖితపూర్వక వినతిపత్రాలు సమర్పించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.ధర్నాకు బయలుదేరే ముందు అల్వాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల మాణిక్యరెడ్డి మాట్లాడుతూ, ప్రభావిత కాలనీలకు బీజేపీ అండగా ఉంటుందని, ప్రజల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని తెలిపారు.పలు డివిజన్ల నుంచి బస్సులు ఏర్పాటు చేయగా, అనేక మంది కాలనీ వాసులు కార్లలో తరలివచ్చి ధర్నాకు మద్దతు తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ వర్మ, డివిజన్ అధ్యక్షులు అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, వినయ్ శంకర్, సుజాత, ఉదయ్ ప్రకాష్‌తో పాటు రాజీ రెడ్డి, సూర్య, విజయ్ మంద, అనిల్, కాలనీ అధ్యక్షులు, ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెల్త్‌కేర్ ఇండియన్ మార్కెటింగ్ అవార్డ్స్ లో మహావీర్ హాస్పిటల్




**ఖైరతాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి) :** గత సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మహావీర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ టూత్‌బ్రష్‌కు బదులుగా వెదురు టూత్‌బ్రష్‌ను వాడేలా ప్రజలను ప్రోత్సహించిందని ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చొరవతో వారు 'మైండ్‌ఫుల్ మార్నింగ్' అనే కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ చేసే ఉదయపు దినచర్యను పర్యావరణ అవగాహన కల్పించే విధంగా మార్చారని అన్నారు. ఈ అద్భుత ఆలోచన ఈ4ఎం ఇండియన్ మార్కెటింగ్ అవార్డ్స్ సౌత్ 2026లో ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన సుస్థిర మార్కెటింగ్ విభాగంలో గోల్డ్ అవార్డును గెలుచుకుందన్నారు. ఈ అవార్డును మహావీర్ హాస్పిటల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, టెంపెస్ట్ అడ్వర్టైజింగ్, ట్రస్టీ మెంబర్ అయిన రేఖా ఓస్వాల్ అందుకున్నారని తెలిపారు. మహావీర్ హాస్పిటల్ డెంటల్ విభాగం.., రోగులు, సందర్శకులు మరియు సిబ్బందికి పర్యావరణ అనుకూల వెదురు టూత్‌బ్రష్‌లతో పాటు సమాచార కరపత్రాలను పంపిణీ చేయడం ద్వారా ఈ ఆలోచనకు ప్రాణం పోసిందన్నారు. తద్వారా ఈ అవగాహనను మరుసటి రోజే ప్రారంభించగలిగే ఒక కార్యాచరణగా మార్చిందన్నారు. ఈ ప్రచారం, కేవలం రోగుల గురించే కాకుండా, వారు నివసించే సమాజం, పర్యావరణం పట్ల కూడా శ్రద్ధ వహించే బాధ్యతాయుతమైన ఆరోగ్య సంరక్షణ పట్ల విస్తృత నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లు ఐడీఎల్ చెరువులో ఏర్పాటు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ గణేష్ నిమజ్జనానికి సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను సమీక్షించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్, కూకట్‌పల్లి జోన్ జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్,గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో కలిసి ఐడీఎల్ చెరువులోని గణేష్ నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతంలో భక్తుల రాకపోకలు,ప్రవేశ మార్గాలు,పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ,విద్యుత్ దీపాల ఏర్పాటు,ట్రాఫిక్ నిర్వహణ, భద్రత,ఇతర అవసరమైన పౌర సదుపాయాలను సమీక్షించారు.నిమజ్జన కార్యక్రమం ప్రారంభానికి ముందుగానే అవసరమైన సిబ్బంది,యంత్రాలు,ఇతర పరికరాలను అందుబాటులో ఉంచాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.నిమజ్జన కాలం మొత్తం నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ,చెత్త తొలగింపు,పరిసరాల పరిశుభ్రత ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులకు సురక్షితమైన,సాఫీగా సమర్థవంతంగా నిర్వహించే గణేష్ నిమజ్జనానికి అవసరమైన పౌర సదుపాయాలు,భద్రతా చర్యలు అందుబాటులో ఉండేలా సీఎంసీ, సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తున్నాయి.

# ములుగు రాజుకు ముద్దం నరసింహ యాదవ్ నివాళి

. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కౌన్సిలర్ ములుగు లక్ష్మీనరసమ్మ కుమారుడు ములుగు రాజు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ శ్రీ ముద్దం నరసింహ యాదవ్ ములుగు రాజు భౌతికదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ములుగు రాజు మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ములుగు వినోద్ కుమార్, నందు యాదవ్, గోవర్ధన్ రెడ్డి, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొని ములుగు రాజుకు శ్రద్ధాంజలి ఘటించారు.

# గ్లోబల్ ట్యాక్స్ రంగంలో కెరీర్ అవకాశాలు



హైదరాబాద్: గ్లోబల్ ట్యాక్స్ రంగంలో విద్యార్థులు, యువ ప్రొఫెషనల్స్‌కు అంతర్జాతీయ కెరీర్ అవకాశాలను అందించడమే లక్ష్యంగా గ్యాన్‌ట్రెక్ అకాడమీ, తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ తో కలిసి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్యాన్‌ట్రెక్ అకాడమీ వ్యవస్థాపకురాలు మరియు మెంటర్ సి ఏ, ఈఏ శీతల్ రాజ్‌పురోహిత్ తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. జయరాం మాట్లాడుతూ భారతదేశంలోని విద్యార్థులు, ప్రొఫెషనల్స్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కెరీర్ మార్గాలను పరిచయం చేయడమే గ్యాన్‌ట్రెక్ లక్ష్యమని తెలిపారు. 12వ తరగతి, అంతకంటే పై విద్యార్హత కలిగిన విద్యార్థులు, వర్కింగ్ ప్రొఫెషనల్స్, సి ఏ ఆస్పిరెంట్స్, ఈ ఏ కెరీర్ మార్గాన్ని ఎంచుకోవచ్చని తెలిపారు. మిగతా వివరాల కోసం 8520050101, 9441792625, 8096620051 నెంబర్స్ లలో సంప్రదించాలని

# విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

వెయ్యి రోజుల పాలన 1000 మంది విద్యార్థులతో నిరసన ర్యాలీ

యువతను, విద్యార్థులను మోసం చేసిన కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదు

తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి






**తాండూరు సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి :-** విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హాజరయ్యారు. తాండూరు పట్టణం ఇందిరా చౌక్ వద్ద జరిగిన నిరసన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై యువత తలపెట్టిన సమరభేరికి ఇంతమంది విద్యార్థులు మద్దతు తెలపడం అభినందనీయమన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తాండూరు పట్టణంలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వ విధానానికి నిరసన తెలిపారు. యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ సమస్య, విద్యార్థుల సంక్షేమం, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీశారు.వెయ్యి రోజులు గడిచినా యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువత ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రశ్నించే యువత గొంతును అణచివేయలని చూస్తే ఈ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చింది ఎవరు? ఓట్లు అడిగింది ఎవరు? అధికారంలోకి వచ్చాక వాటిని ఎందుకు అమలు చేయడం లేదు? యువతకు ఉద్యోగాలు ఎక్కడ? విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.యువతను అణచివేయడం ఎవరి తరం కాదని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పీఠాన్ని కదిలించడం పెద్ద లెక్క కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ బీఆర్ఎస్వీ ప్రతినిధులు, యువకులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల చేతుల్లోనే తెలంగాణ భవిష్యత్

విద్యార్థులను దేశాభివృద్ధికి దిక్సూచిగా తీర్చిదిద్దాలి

సీఎం రేవంత్‌రెడ్డి

123 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు









**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచేలా, విద్యార్థులు దేశాభివృద్ధికి దిక్సూచిగా నిలిచేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శనివారం కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో సీఎం పాల్గొని 123 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి భవిష్యత్‌కు బలమైన పునాదులు వేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. తెలంగాణ విద్యాభివృద్ధిలో గతంలో 28వ స్థానంలో ఉండగా ప్రస్తుతం 17వ స్థానానికి చేరిందని, ఇది ఉపాధ్యాయుల కృషి ఫలితమేనని సీఎం కొనియాడారు. గత రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో 88 వేల మంది విద్యార్థులు అదనంగా చేరారని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో 95 శాతం అడ్మిషన్లు జరిగాయని, సాంకేతిక విద్యలో తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 55 రోజుల్లో డీఎస్సీ ద్వారా 10,006 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, 25,950 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు, 34,706 మంది ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించామని సీఎం తెలిపారు. 317 జీవో సమస్యను పరిష్కరించామని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి విద్యా కమిషన్ ఏర్పాటు చేశామని చెప్పారు. నాకు రెండేళ్ల సమయం ఇవ్వండి.. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత నాది. మీరు విద్యార్థుల కోసం అంకితభావంతో పనిచేయండి అని ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యతో పాటు నైపుణ్యాలకు ప్రాధాన్యం నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని సీఎం అన్నారు. పాఠశాల విద్య అనంతరం విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఐటీఐలను ఏటీసీలుగా, పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పారదర్శక విధానాలతో రాష్ట్రంలో విద్యాభివృద్ధి గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు కూడా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి సభ్యుడు అద్దంకి దయాకర్, తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ యోగితా రాణా, కమిషనర్ దేవసేన, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, స్థానిక మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, జిల్లా అధికారులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఎక్కడ..?

స్కూటీలు ఎక్కడ..?

విద్యా భరోసా కార్డు ఏమైంది..?

కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ యువత సమరభేరి

డాక్టర్ మెతుకు ఆనంద్





వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో శనివారం యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. బీజేఆర్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు సాగిన ర్యాలీలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ యువత, విద్యార్థులు, నిరుద్యోగులను ఆకట్టుకునేలా అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 1000 రోజులు గడుస్తున్నా వాటి అమలుపై చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. ప్రతి మండలంలో అంతర్జాతీయ స్థాయి పాఠశాలలు ఏర్పాటు చేస్తామని, విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని, "ఆ అంతర్జాతీయ పాఠశాలలు ఎక్కడ? ఉచిత రవాణా ఎక్కడ?" అని ప్రశ్నించారు. 18 ఏళ్లు నిండిన విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని చెప్పారని, "ఆ స్కూటీలు ఏమయ్యాయి?" అని నిలదీశారు. ఉన్నత విద్య కోసం ప్రకటించిన విద్యా భరోసా కార్డు పరిస్థితి ఏమిటని ప్రశ్నించిన ఆయన.. నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, తొలి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. "ఉద్యోగాలు ఎక్కడ..? జాబ్ క్యాలెండర్ ఎక్కడ..?" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రచారానికే పరిమితం చేయకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని, యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. హామీల అమలులో ప్రభుత్వం విఫలమైతే యువత తరఫున బీఆర్ఎస్ మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని డాక్టర్ మెతుకు ఆనంద్ హెచ్చరించారు."1000 రోజుల పాలన.. హామీలు ఎక్కడ? యువతకు సమాధానం చెప్పాలి..!" అంటూ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నినదించారు.

# గురువులకు ఘన సన్మానం.. విద్యార్థుల ఆత్మీయ అభివందనం



**మోమిన్ పేట్. సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి )** మోమిన్‌పేట్: వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులను పూలమాలలు, శాలువాలతో సన్మానించి ఆత్మీయంగా అభినందించారు. పలు పాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, భావితరాలను తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉందని పలువురు పేర్కొన్నారు. మేకవనంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వేడుకలను నిర్వహించగా, బూరుగుపల్లిలో సర్పంచ్ పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, ప్రధానోపాధ్యాయుడు గౌరీశంకర్, ఉపాధ్యాయులు వీరేశం, మహేందర్, రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోమిన్ పెట్ జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి



**మోమిన్ పెట్. సెప్టెంబర్.5 (ప్రజా జ్యోతి)** మన జీవితంలో తల్లిదండ్రుల తర్వాత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదే అని వారు మనకు చదువుతో పాటు మంచి విలువలు కూడా నేర్పిస్తారని ఉపాధ్యాయులు లేకపోతే జ్ఞానం అనే వెలుగు మన జీవితాల్లో చేరేది కాదని వారు చూపే మార్గమే మన విజయానికి పునాది అవుతుందని నిజమైన చరిత్ర సృష్టికర్త ఉపాధ్యాయుడే అని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాని పురస్కరించుకుని శనివారం మండల పరిధిలోని మోమిన్ పెట్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ న్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవాని పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి స్వీట్లు పంచుకున్నారుఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త, పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఆదర్శప్రాయుడైన విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజు సెప్టెంబర్ 5 న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత గురువులు ముఖ్య పాత్ర పోషిస్తారని గురువులు జీవితంలో మంచి చెడులు చెప్పి జీవిత పాఠాల నేర్పిస్తారని అందుకే పెద్దలు మాతృదేవోభవ, పితృదేవో భవ, ఆచార్యదెవొ భవ అని గొప్పగా పోగొడారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మల్లేశం సమ్మయ్య ప్రభాకర్ ప్రభావతి శ్రీవాణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కల నిజమైంది.. డాక్టర్ కాబోతున్న ఎన్కతల బిడ్డ సంజన



**మోమిన్‌పేట్: సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)** పేదరికం చదువుకు అడ్డంకి కాదని నిరూపిస్తూ వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామానికి చెందిన బేగరి సంజన ఎంబీబీఎస్ సీటు సాధించి గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచింది. నిరుపేద కుటుంబానికి చెందిన సంజన తండ్రి అనిల్. ఖమ్మంలోని గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించిన సంజన, పట్టుదలతో చదివి వైద్య విద్యలో సీటు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంజన విజయంతో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సంజన నిరూపించిందని, ఆమె విజయం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి పేదలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మోమిన్‌పేట్ మండల ప్రజల తరఫున బేగరి సంజనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఉప్పల్ జోన్ డీసీపీ సురేష్ కుమార్(ఐపీఎస్) ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని కేకేఆర్ గార్డెన్స్‌లో గణేష్ ఉత్సవాల నిర్వహణపై సమన్వయ సమావేశం



ఉప్పల్,సెప్టెంబర్5,ప్రజాజ్యోతి: ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా(ఐఏఎస్)ఉప్పల్ జోన్ అదనపు డీసీపీ వెంకట రమణ ఉప్పల్ డివిజన్ ఏసీపీ వెంకట్ రెడ్డి,మేడిపల్లి ఏసీపీ మోహన్ కుమార్,ఉప్పల్ జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ ఓ లు, సంబంధిత శాఖల డి ఈ లు ఏ డి ఈ లు, అలాగే గణేష్ ఉత్సవ నిర్వాహకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో గణేష్ విగ్రహాల ఏర్పాటు, నవరాత్రి కార్యక్రమాలు నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా సజావుగా నిర్వహించేలా చూడాలని నిర్వాహకులకు తగిన సూచనలు జారీ చేశారు. ఉత్సవాల విజయవంతమైన ప్రశాంతమైన నిర్వహణ

# ఛలో ఇందిరా పార్క్‌కు ఓల్డ్ బోయిన్‌పల్లి బీజేపీ నేతలు

**జీవో 22గా బాధితులకు మద్దతుగా నిరసన దీక్ష**

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో భారీగా తరలింపు**






**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సూచన మేరకు, మేడ్చల్--మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వేదికగా నిర్వహిస్తున్న నిరసన దీక్షకు మద్దతుగా ఓల్డ్ బోయిన్‌పల్లి బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్‌పల్లిలోని బీజేపీ పార్టీ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు. హస్మత్‌పేట్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం 'ఛలో ఇందిరా పార్క్' కార్యక్రమానికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఏనుగుల తిరుపతి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా నిరుపేదలే లక్ష్యంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేసే పాలనగా మారిందని అన్నారు. హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఏనుగుల తిరుపతి ఆరోపించారు. ప్రజా సమస్యలు, జీవో 22గా బాధితుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు బీజేపీ కార్యకర్తలుగా తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేత జహంగీర్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ మహ్మద్ ముజుబుద్దీన్**



**శామీర్‌పేట్, సెప్టెంబర్5 (ప్రజాజ్యోతి)** బీఆర్ఎస్ నాయకుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ జాహింగిర్ కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేసే నైతిక అర్హత లేదని, చిల్లర రాజకీయాలు మానుకోవాలని రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ మహ్మద్ ముజీబుద్దీన్ హితవు పలికారు. రెండు రోజుల క్రితం శామీర్ పేట్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ నిర్వహించిన ధర్నాలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జహంగీర్ కాంగ్రెస్ నాయకత్వంపై చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు శామీర్ పేట్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బిఆర్ఎస్ వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీబుద్దిన్, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింహ యాదవ్‌లు సమావేశంలో మాట్లాడుతూ.. నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి శ్రమిస్తున్న మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు ల జోలికి వస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. తమ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు కొనసాగిస్తే, బిఆర్ఎస్ నేతలు వీధుల్లో తిరగడం కష్టమవుతుందని హెచ్చరించారు. శాసనసభ ఎన్నికల్లో గెలిచిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నియోజకవర్గ సమస్యలను గాలికొది లేసి డ్యాన్స్ లు చేస్తూ కాలక్షేప మహోత్సవాల్లో తేలుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ వజ్రేష్ యాదవ్ ప్రజా సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తుండటాన్ని బిఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని ఆరోపించారు. గత పదేళ్ల తమ పాలనలో మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన బిఆర్ఎస్ నాయకులకు, నేడు ప్రభుత్వంపై మాట్లాడే అర్హత లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మైనార్టీల అభివృద్ధి కోసం రూ. 5 కోట్లు కేటాయించడంతో పాటు కుట్టు మిషన్లు, టూల్ కిట్స్ పంపిణీ చేస్తూ ఆ వర్గాలకు చేయూతనందిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా, గతంలో ప్రోటోకాల్‌ను తుంగలో తొక్కిన మల్లారెడ్డి వైఖరిని గుర్తుచేస్తూ.. ఇప్పుడు ప్రోటోకాల్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్టిఏ మెంబర్ బీమిడి జైపాల్ రెడ్డితో పాటు ముఖ్య నాయకులు మహేందర్ యాదవ్, కిషోర్ యాదవ్, అశోక్, శంకర్ గౌడ్, డప్పు సాయిబాబు, వంగ నర్సింహారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ భేరీ..
# షాబాద్‌లో హోరెత్తిన బైక్ ర్యాలీ







**నాగర్‌గూడ నుంచి షాబాద్ వరకు భారీ బైక్ ర్యాలీ..**

**కాంగ్రెస్ హామీలు అమలు చేయాలని డిమాండ్**

**షాబాద్, సెప్టెంబర్ 06 ( ప్రజాజ్యోతి )** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం షాబాద్ మండలంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్నం అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగర్‌గూడ నుంచి ప్రారంభమైన ర్యాలీ వివిధ గ్రామాల మీదుగా షాబాద్ మండల కేంద్రానికి చేరుకుంది. సుమారు నాలుగు గంటలపాటు సాగిన ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బైక్‌లపై పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, ఎన్నికల హామీల అమలుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**యువత, నిరుద్యోగులను పట్టించుకోవడం లేదు**

సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా యువత, నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

**ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోంది**

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.

**హామీలు అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం**

శంభీపూర్ రాజు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, హామీల అమలులో జాప్యం చేస్తే మరింత బలమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. పట్నం అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగర్‌గూడ నుంచి ప్రారంభమైన ర్యాలీ షాబాద్ మండల కేంద్రానికి చేరుకోవడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. భారీగా కార్యకర్తలు తరలిరావడంతో షాబాద్ మండలంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

కార్యక్రమంలో శంభీపూర్ రాజు, విజయ్ ఆర్య, పీఏసీఎస్ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, నర్సింలు, పాలమాకుల మల్లయ్య, మద్దూరు పాండు, షాబాద్ దర్శన్, రాజు, విశ్వ మాదిగ, నరసింహారెడ్డి, సంజీవ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహేష్ గ్లోబల్ ఎక్సలెన్స్ మార్షల్ ఆర్ట్స్ బ్రూస్ లీ అవార్డుల ప్రదానం




**తలకొండపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి)** మార్షల్ ఆర్ట్స్ రంగంలో విశిష్ట ప్రతిభ, సేవలు అందించిన వారికి అందజేసే మహేష్ గ్లోబల్ ఎక్సలెన్స్ మార్షల్ ఆర్ట్స్ బ్రూస్ లీ అవార్డులను పలువురు ప్రముఖులు ఘనంగా శనివారం అందుకున్నారు. మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గబ్బర్ సింగ్ సాయి, శివం శివరాత్రి, కేశవ్ గౌడ్, కాజావుద్దీన్, అమర్ సింగ్ తదితరులు అవార్డులు అందుకున్నారు. మార్షల్ ఆర్ట్స్ రంగంలో ప్రతిభ, క్రమశిక్షణ, సేవా భావంతో ముందుకు సాగుతున్న వారిని గుర్తించి ప్రోత్సహించడమే ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. అవార్డులను ప్రముఖుల చేతుల మీదుగా అందుకోవడం పట్ల అవార్డు గ్రహీతలు ఆనందం వ్యక్తం చేశారు. మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

# పాఠశాల ప్రహారీ గోడ ఆనుకొని ఉన్న డబ్బాను తొలగించాలి

**గ్రామపంచాయతీకి ఫిర్యాదు చేసిన ఉపాధ్యాయులు**

**డబ్బా తొలగించేందుకు నాలుగైదు రోజుల సమయం కోరిన డబ్బా యజమాని**

**అక్రమ కట్టడాలు నిర్మాణాలు చేపడితే పంచాయితీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం**

**సర్పంచ్ సీమ సుల్తాన్**





**బషీరాబాద్, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రహరీ గోడను ఆనుకొని ఏర్పాటు చేసిన డబ్బాను తొలగించాలని ఉపాధ్యాయులు గ్రామపంచాయతీకి ఫిర్యాదు చేశారు. అదే గ్రామానికి చెందిన నగేష్ పాఠశాల ప్రహరీ గోడను ఆనుకొని డబ్బా ఏర్పాటు చేసినట్లుతెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున డబ్బాను తొలగించాలని సర్పంచ్ సీమా సుల్తాన్, ఉపసర్పంచ్, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు సూచించారు. డబ్బాను తొలగించేందుకు నగేష్ నాలుగైదు రోజుల సమయం కోరినట్లు సర్పంచ్ తెలిపారు. గడువులోగా డబ్బాను తొలగించకపోతే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తొలగిస్తామని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా గ్రామపంచాయతీ అనుమతి తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే పంచాయతీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని సర్పంచ్ సీమా సుల్తాన్ తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగం కు ఆశించకుండా స్వయం ఉపాధిని ఎంచుకోవాలి.

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు ఆర్ కృష్ణయ్య.**



**మోమిన్ పేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)** నేటి ఆధునిక సమాజంలో యువత ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూసి మోసపోకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని తనకాళ్ల పైన తాను నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. బుధవారం మోమినిపేట మండల కేంద్రంలోని ఏజీ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి ఎంచుకొని కనకాల నిలబడేందుకు ఇలాంటి రంగాన్ని ఎంచుకున్న యజమాని సాయి అరవింద్ గౌడ్ ను ఆయన అభినందించారు. మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న వసతి గృహాన్ని గ్రామపంచాయతీ కార్యాలయమునకు వాడుకునేందుకు ఇవ్వాలని, సర్పంచ్, సంధ్యా సుభాష్ గౌడ్, ఆర్ కృష్ణయ్య దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి జిల్లా సాంఘిక సంక్షేమ అధికారికి ఫోన్ లోమాట్లాడి వాడుకునేందుకు అనుమతి ఇస్తామన్నారు. అందుకు సర్పంచ్ సంతోషించి మోమిన్ పేటకు అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, కార్యాలయం సాయి అరవింద్ గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డబ్బుని వెంకట్, వెంకట్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో సీఎం పర్యటన ప్రశాంతంగా ముగింపు

**పటిష్ట బందోబస్తు నిర్వహించిన పోలీసు శాఖ**

**పోలీస్ సిబ్బందికి ఇన్‌చార్జ్ ఎస్పీ అభినందనలు**





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి) :** తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ పర్యటన పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ముగిసింది. ఛార్మినార్ జోన్ డీఐజీ చందన దీప్తి, ఆధ్వర్యంలో పోలీసులు పర్యటనకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. బందోబస్తుతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, రూట్ భద్రత, కీలక ప్రాంతాల పర్యవేక్షణను సమర్థవంతంగా నిర్వహించారు. పర్యటన విజయవంతంగా పూర్తైన అనంతరం వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ పరితోష్ పంకజ్, , అదనపు ఎస్పీ రాజేష్ మీనా, పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో, క్రమశిక్షణతో, అప్రమత్తంగా విధులు నిర్వర్తించడంతో ముఖ్యమంత్రి పర్యటన ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా ముగిసిందని ఎస్పీ పేర్కొన్నారు. పర్యటన విజయవంతానికి కృషి చేసిన ప్రతి పోలీసు అధికారి, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్

### పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ

**మహబూబ్ నగర్ :** విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోందన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం చెప్పారు. సాంకేతిక విద్యకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ద్వారా అనేక సమస్యలను పరిష్కరిస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఇటీవల ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేయడం తనకు చాలా బాధ కలిగించిందన్నారు. కార్యక్రమానికి ముందు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

## ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా..

### వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను: అయ్యన్నపాత్రుడు

**శ్రీకాకుళం :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రకటన చేశారు. తాను ఇకపై రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. నర్సీపట్నంలో జరిగిన తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన అయ్యన్న, అసెంబ్లీ స్పీకర్‌గా తనకు మిగిలి ఉన్న

## సమాజంలో గురువుల పాత్ర ఏనలేనది:


### హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** మాజంలో గురువుల పాత్ర ఏనలేనిది అని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గంగారాం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠాలలో పనిచేస్తున్న ఉపాద్యాయ,ఉపాద్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండ విజయ్ మాట్లాడుతూ... విద్యార్థులను తీర్చి దిద్ది భావి భారత పౌరులు గా తయారు చేసే అవకాశం కేవలం గురువులకు ఉందని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుభాష్ తో పాటు యూసుఫ్,యస్ బీమమ్మ, యంపి విజయలక్ష్మి, ప్రీతీ, కృష్ణ వేణి, స్వప్న , రాధిక, శ్రావణీ, కవిత,దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ రథోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్

. మైనంపల్లి హన్మంతరావుతో కలిసి పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే





**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మారేడ్‌పల్లిలో నిర్వహించిన శ్రీకృష్ణ రథోత్సవ వేడుకల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావుతో కలిసి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంటోన్మెంట్ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరబోయిన సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ స్వామివారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఆనందాన్ని తీసుకురావాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యాదవ సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీ నీటి దోపిడీకి రేవంత్ సర్కార్ సహకారం: కేటీఆర్ ధ్వజం

**హైదరాబాద్ :** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలిపివేయాలని జారీ చేసిన ఆదేశాలు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు కోలుకోలేని గొడ్డలిపెట్టు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేఆర్ఎంబీ నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి, నిర్లక్ష్యానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. ఎల్‌నినో పేరు చెప్పి కేఆర్ఎంబీ తెలంగాణ హక్కులను కాలరాస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోరుమెదపకపోవడం దారుణమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ నిబంధనల ప్రకారం, ఏ హక్కుతో వెలిగొండ ప్రాజెక్టుకు చట్టవిరుద్ధంగా నీటిని తరలిస్తోందో చెప్పాలని నిలదీసిన కేటీఆర్, ఏపీ నీటి దోపిడీ బోర్డు కళ్లకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. అక్కడ ఏపీ ప్రభుత్వం తన రాష్ట్ర ప్రయోజనాల కోసం దర్జాగా వెలిగొండకు నీటిని తరలిస్తుంటే, ఇక్కడ తెలంగాణలోని రేవంత్ సర్కార్ మాత్రం పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంపులను మూసివేసి ఏపీకి సహకరిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి తన అసమర్థ పాలనతో శ్రీశైలం, నాగార్జున సాగర్ రిజర్వాయర్లను ఏపీకి దారాదత్తం చేశారని ధ్వజమెత్తారు. విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేస్తే నాగార్జున సాగర్ ఎడమ కాలువ, కల్వకుర్తి, జూరాల, నెట్టెంపాడు, భీమా ఎత్తిపోతల పథకాల కింద రైతుల పొలాలు ఎండిపోవడమే కాకుండా, బోర్ల కింద వ్యవసాయం చేసే రైతులకు కరెంట్ అందక తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీశైలంలో ఆగస్టు 21న 169 టీఎంసీలుగా ఉన్న నీటి నిల్వలు కేవలం 15 రోజుల్లోనే 139 టీఎంసీలకు పడిపోవడంపై స్పందిస్తూ, ఈ వ్యవధిలోనే 30 టీఎంసీల నీరు ఎలా మాయమయ్యిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి వద్ద కేవలం మూడు మోటార్లు మాత్రమే నడుస్తున్నాయని, కృష్ణా జలాలను ఏపీ యథేచ్ఛగా తరలిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం కరవైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, రైతాంగానికి చేస్తున్న ద్రోహాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టి తీరతామని కేటీఆర్ హెచ్చరించారు

**ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ యువతకు స్కిల్ లేదనడానికి రేవంత్ రెడ్డికి ఏ అర్హత ఉందని, ఆయన స్వయంగా ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మోసాలపై బీఆర్ఎస్ నిర్వహించిన 'యువభేరి' సభలో పాల్గొన్న కేటీఆర్, కేవలం లక్కీ లాటరీ తగలడం వల్లే రేవంత్ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీనే గడగడలాడించిన తెలంగాణ యువశక్తికి రేవంత్ రెడ్డి ఓ లెక్కే కాదన్నారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట పెద్ద పెద్ద మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇవ్వడం మానేసి లూటీఫికేషన్‌లు నడుపుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలంటున్న కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాలా, లేక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. ప్రజలకు చేసిన 420 రకాల మోసాలకు గానూ రేవంత్ రెడ్డి 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులు రాబోతున్నాయని హెచ్చరించారు. మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమ ప్రభుత్వం 2.32 లక్షల ఉద్యోగాలు ఇస్తే, ఈ వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చినవి కేవలం 16 వేల ఉద్యోగాలేనని చెప్పారు. ఉద్యోగాల కల్పనపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.



## విద్యతోనే సమాజం అభివృద్ధి

### జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్

**శామీర్ పేట్, సెప్టెంబర్ 05,(ప్రజాజ్యోతి)** విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ అన్నారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొల్తూరు జడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులను జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ గోపగాని గురువయ్య గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఉపాధ్యాయులు కేవలం విద్యను బోధించడమే కాకుండా, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన, దేశభక్తి వంటి మంచి లక్షణాలను పెంపొందించి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి విద్య ఎంతో అవసరమని, విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు, సలహాలను పాటిస్తూ మంచి లక్ష్యాలను ఏర్పరచుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తత, ట్రాఫిక్ నిబంధనలు మరియు రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## నేటి బాలలే రేపటి పౌరులు

. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యం

.ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు బి.కల్పన

**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) ఆర్కెపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సత్కరించి, వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.కల్పన మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను అందించేందుకు ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ కృషి చేస్తారని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి, సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సయ్యద్ రూహి, భారతి, టి.వర్షా తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో పేదల కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ "కాంగ్రెస్ పార్టీ"

**పూరిగుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**పార్టీలకతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం**

**కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక బీఆర్ఎస్ నాయకుల అసత్య ఆరోపణలు**

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**





**తలకొండపల్లి,సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** దేశంలో,రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ వేడుకలు,అభివృద్ధి పనులను నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు. రామకృష్ణాపురం గ్రామంలో సొంత జాగా ఇచ్చి రాజీవ్ గాంధీ కాలనీగా రూపొందిస్తూ పేదల కోసం మంజూరు చేసి నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను,అలాగే హెచ్ఎండీఏ నిధులు రూ. 40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలోని బురుజుగడ్డ ఆంజనేయ స్వామి దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో తలకొండపల్లి పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి సమక్షంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పేద ప్రజలందరికీ నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలను పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని అన్నారు. గతంలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి చేసి ఇస్తోందని,కల్వకుర్తి నియోజకవర్గంలో దాదాపు 5608 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల కళ్లల్లో ఆనందం నింపుతున్నామని అన్నారు. తలకొండపల్లి మండలానికి 14,240 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు చేశామని,ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ అందజేస్తున్న సన్నబియ్యాన్ని రోడ్లపై వండి,అదే బియ్యం తింటూ విమర్శలు చేయడం సరికాదని అన్నారు. పూరిగుడిసెలు లేని నియోజకవర్గంగా కల్వకుర్తిని తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతి తండా,గిరిజన పల్లెల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల సొంతింటి కలను నెరవేరుస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

**అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి**

అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజలతో సమన్వయంతో పనిచేయాలని,పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమం అందేలా చూడాలని ఆదేశించారు. పేదలకు సమన్యాయం అందేలా చూడాలని విమర్శలు చేయకూడదని అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరువయేలా అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా నరసింహ,పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,టీపీసీసీ జిల్లా కార్యదర్శి డీ.రఘురాములు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి, లింగరావుపల్లి ఉప సర్పంచ్ బూత్కూరు వెంకటరెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ శ్యామసుందర్ రెడ్డి,ఎంపీడీవో సీతారామమ్మ,తహసిల్దార్ కె.రమేష్ కుమార్,డీటీ రాజశేఖర్ రెడ్డి,ఆర్ఐ శ్రవణ్ కుమార్ నాయకులు పయ్యావుల రమేష్ యాదవ్,డేవిడ్,అవంచ నరసింహారెడ్డి,ఇంద్రకంటి రాఘవేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బోధనా ప్రతిభకు జిల్లా స్థాయి పురస్కారం

### రాములుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**చేవెళ్ల సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):** ఎన్కెపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నర్సాని రాములుకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం--2026 లభించింది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. శ్రీ ఇందు ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, డీఈఓ వెంకటేశ్వర్లు, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా రాములు ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, వారిని భావి భారతదేశ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషి, అంకితభావం, బోధనా ప్రతిభను గుర్తించి ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా రాములను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు.